తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :270 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 13 సోమవారం జనవరి 2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur






పాలమూరు జిల్లా అభివృద్ధికి

## కట్టుబడి ఉన్నాం :

డిప్యూటీ సీఎం భట్టి

**తిమ్మాజిపేట, జనవరి 12 :తెలుగు వెలుగు ప్రతినిధి**

ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లిలో రూ.3.45 కోట్లతో నిర్మించనున్న 33/ 11 కేవీ సబ్‌స్టేషన్‌కు ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎంపీ మల్లు రవితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు అభివృద్ధికి రానున్న ఐదేండ్లలో రూ.లక్ష కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని, ఆర్అండ్ఆర్ ప్యాకేజీని కూడా అమలు చేస్తామన్నారు. ముఖ్యంగా కృష్ణానీటిలో ప్రతిచుక్కను ఒడిసిపట్టి తాగునీటితోపాటు 12లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌తోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

భారత్ తరపున ట్రంప్

## ప్రమాణస్వీకారానికి వెళ్లనున్న

విదేశాంగ మంత్రి జైశంకర్

**తెలుగు వెలుగు ప్రతినిధి**



డొనాల్డ్ ట్రంప్ ఈ నెల 20న అమెరికా నూతన అధ్యక్షుడిగా (47వ అధ్యక్షుడిగా) ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారత్ తరఫున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ హాజరుకానున్నారు. ట్రంప్ ప్రమాణస్వీకార నిర్వహణ కమిటీ ఆహ్వానం మేరకు భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. దాంతో ప్రమాణస్వీకారానికి ఒకరోజు ముందే జైశంకర్ అమెరికాకు వెళ్లనున్నారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ శాఖ ప్రెస్ కాన్ఫరెన్స్ ద్వారా వెల్లడించింది. జైశంకర్ కేవలం ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొనడానికి మాత్రమే అమెరికాకు వెళ్లడంలేదని,

వివరాలు 2లో



పదవీకాలం పొడిగింపు

## సరికాదు..

దేశంలో పేపర్ లీకేజీలు వ్యాపారమైంది

ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ వ్యాఖ్య

**బెంగళూరు, జనవరి 11 :తెలుగు వెలుగు**

ఏ పదవికైనా సర్వీసు పొడిగింపు సరికాదని, వరుసలో తర్వాత ఉన్న వారికి ఇది ఎదురు దెబ్బనేనని ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో శనివారం ప్రారంభమైన రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల 25వ జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోపన్యాసం చేశారు. పదవీకాలాన్ని పొడిగించడం అంటే కొందరు వ్యక్తులు తప్ప మరొకరు ఆ పదవిని చేపట్టలేరని చెప్పడమేనని, ఇది ఒక కల్పన మాత్రమేనని అన్నారు.

వివరాలు 2లో



అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి..

క్రౌడ్ ఫండింగ్ ప్రచారాన్ని

## ప్రారంభించిన

ఢిల్లీ సీఎం అతిషి

**న్యూఢిల్లీ:తెలుగు వెలుగు**

దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకురాలు, సీఎం అతిషి తర్వలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కల్కాజీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. దీని కోసం క్రౌడ్ ఫండింగ్ ప్రచారాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. తన పార్టీ పని, నిజాయితీ రాజకీయాలకు ప్రజలు మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు అన్నారు. ఎన్నికల్లో పోటీకి అవసరమైన డబ్బును ప్రజల నుంచి విరాళంగా పొందేందుకు ఆన్‌లైన్ లింక్‌ను విడుదల చేశారు. కాగా, ఢిల్లీ ఎన్నికల్లో పోటీ కోసం తనకు రూ.40 లక్షలు అవసరమని ఢిల్లీ సీఎం అతిషి తెలిపారు. ఆప్ ఎల్లప్పుడూ సామాన్యుల నుంచి వచ్చే చిన్న విరాళాల సహాయంతో ఎన్నికల్లో పోరాడిందని చెప్పారు.

వివరాలు 2లో

## తెలుగు ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు..!

**తెలుగు వెలుగు ప్రతినిధి**



తెలుగు ప్రజలందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని దాదాపు కోటి మంది రైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీ కుటుంబాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు తెస్తుందని అన్నారు. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచటంతో పాటు వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నగదు సాయం, ఆహార భద్రతను అందించే కొత్త రేషన్ కార్డులు,

వివరాలు 2లో

భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా

## ఇండోనేషియా అధ్యక్షుడు..!

**తెలుగు వెలుగు**



మరో రెండు వారాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించుకునేందుకు భారత్ సిద్ధమవుతోంది. జనవరి 26న దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో

వివరాలు 2లో

రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ దాకా ఒక్కరైనా

## ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారా? :



● కాంగ్రెస్ నాయకులు ఊర్లోకి వస్తే ఎకరాకి 15 వేలు ఇవ్వాల్సిందే ● ఒక ఎకరం భూమి ఉన్న వారిని కూడా రైతులుగా గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ ● చిల్లరగాళ్లతో తిట్టించుడు మానుకోవాలి ● మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

**తెలుగు వెలుగు**

రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిగ్గులేకుండా సంబరాలు చేయమంటున్నారని.. కానీ గ్రామాలకు వస్తే కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీస్తున్నారని తెలిపారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నిలబెట్టుకుందా అని ప్రశ్నించారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 9 వేల రూపాయలను ఏటా రైతులను ముంచుతున్నదని హరీశ్‌రావు తెలిపారు. వానాకాలం గుండు సున్నా.. యాసంగికి ఎగవేతలు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు ఊర్లోకి వస్తే ఎకరాకి 15 వేలు ఇవ్వాల్సిందే అని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఒక్క పంటకు కూడా సరిగ్గా ఇవ్వడం లేదని మండిపడ్డారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇవ్వడం లేదని.. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి నోరు పెంచి అరిచారని అన్నారు. అధికారంలోకి వచ్చాక రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తానని చెప్పి 9 వేలు ఎగ్గొట్టి ఆరు వేలు మాత్రమే ఇస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉంటే కేవలం పది లక్షల మందికి మాత్రమే రైతు భరోసా అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు.

వివరాలు 2లో

అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్‌లో

## ఎందుకు చేరారు..

పోచారంను నిలదీసిన ఎమ్మెల్సీ కవిత

**తెలుగు వెలుగు**



కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైనా ఆ పార్టీలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు చేరారో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరని స్పష్టం చేశారు. ఆదివారం బాన్సువాడలో పర్యటించిన కవిత మీడియాతో మాట్లాడుతూ కన్న తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్రోహం చేశారని ఆరోపించారు.

వివరాలు 2లో

ఇంత దురహంకారం

## మంచిది కాదు..

తమిళనాడు సీఎంపై గవర్నర్ కామెంట్స్

**తెలుగు వెలుగు**



తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కు ఇంత దురహంకారం పనికిరాదని ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి మండిపడ్డారు. తమిళనాడు అసెంబ్లీ సాక్షిగా జాతీయ గీతానికి, రాజ్యాంగానికి జరిగిన అవమానాన్ని దేశం క్షమించదని అన్నారు.

వివరాలు 2లో

## మోదీ మాటలు నష్ట నివారణ కోసమే

కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్

**న్యూఢిల్లీ :తెలుగు వెలుగు**



ప్రధాని మోదీ తాజాగా పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చెప్పిన మాటలు ఇప్పుడు రాజకీయంగానూ చర్చనీయాంశమయ్యాయి.

వివరాలు 2లో



# అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్..

## నాకు ఎవరి మద్దతు అవసరం లేదు: డీకే

తెలుగు వెలుగు ప్రతినిధి

ఐదేళ్లపాటు అధికారంలో ఉండేలా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని దీవించారని, పార్టీ అధిష్ఠానం ఆదేశాల ప్రకారం తాను, సీఎం సిద్ధరామయ్య నడుచుకుంటామని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ శనివారం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో అధికారం కోసం కుమ్ములాటలు జరుగుతున్నాయంటూ వస్తున్న వార్తలను తోసిపుచ్చడానికి ఆయన ప్రయత్నించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న డీకే శివకుమార్ రాక సందర్భంగా ఇక్కడ పార్టీ కార్యకర్తలు కాబోయే ముఖ్యమంత్రి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తనకు ఎవరి మద్దతు అవసరం లేదని, పార్టీ నాయకత్వం ఆదేశాలకు కట్టుబడి ఉంటానని విలేకరులతో మాట్లాడుతూ ఆయన స్పష్టం చేశారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికార పార్టీ రాజకీయాల్లో మార్పు జరిగే ప్రసక్తి లేదని ఆయన తెలిపారు. సీఎం పోస్టు మార్పిడిపై బయట జరుగుతున్న ప్రచారానికి విలువ లేదని ఆయన వ్యాఖ్యానించారు.



## ఢిల్లీలో అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు

# రూ.8,500.. కాంగ్రెస్ హామీ

తెలుగు వెలుగు ప్రతినిధి




న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలోకి వస్తే విద్యావంతులైన నిరుద్యోగులకు నెలకు రూ.8,500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. 'యువ ఉడాన్ యోజన' పథకం కింద ఏడాది పాటు ఈ ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించింది. యువతకు కంపెనీల్లో శిక్షణతోపాటు ఈ ఆర్థిక సహాయాన్ని వాటి ద్వారా అందజేస్తామని పేర్కొంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్, ఇతర కాంగ్రెస్ నేతలు ఢిల్లీ ఎన్నికల (%ణవశ్రీష్త్రఱశీశ్రీశ్రీం%) హామీ పోస్టర్లను విడుదల చేశారు.కాగా, ఈ పథకం గురించి సచిన్ పైలట్ వివరించారు. ఇది ఉచిత స్కీమ్ కాదని తెలిపారు. 'ఒక కంపెనీ, ఫ్యాక్టరీ లేదా సంస్థలో నైపుణ్యాలను ప్రదర్శించే యువతకు మేం ఆర్థిక సహాయం అందిస్తాం. ఆ కంపెనీల ద్వారానే వారు ఆ డబ్బు పొందుతారు. ఇది ఇంట్లో కూర్చొని డబ్బు పొందే పథకం కాదు' అని అన్నారు. శిక్షణ పొందిన రంగాల్లో యువత రాణించడమే ఈ పథకం ఉద్దేశమని ఆయన తెలిపారు. తద్వారా నైపుణ్యాలను వారు మెరుగుపరుచుకునేందుకు ఇది దోహదం చేస్తుందని అన్నారు.మరోవైపు జనవరి 6న 'ప్యారీ దీదీ యోజన'ను కాంగ్రెస్ ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే ఢిల్లీలోని మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. అలాగే జనవరి 8న 'జీవన్ రక్షా యోజన'ను ఆ పార్టీ ప్రకటించింది. ఈ పథకం కింద రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా అందిస్తామని హామీ ఇచ్చింది.కాగా, 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనున్నది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

# మా ఓపికను బలహీనంగా తీసుకోవద్దు..

## సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు వార్నింగ్

తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ రెడ్డి హింసా రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ప్రజలు తమను ప్రశ్నించకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. సంక్షేమంలో విఫలమైన రేవంత్ రెడ్డి హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. యాదాద్రిలో దాడులు చేస్తున్నవారిని పోలీసులే ప్రోత్సహిస్తున్నట్లు కనిపిస్తుందని అన్నారు. సిద్దిపేట బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. హోం మంత్రి, ముఖ్యమంత్రిగా ఉండి రేవంత్ రెడ్డి హింసాత్మక సంఘటనలను ప్రోత్సహిస్తే పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు.కౌశిక్ రెడ్డి, అల్లు అర్జున్ ఇళ్ల మీద దాడులు, బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాలపైనా కాంగ్రెస్ గుండాలు దాడులు చేశారని హరీశ్‌రావు మండిపడ్డారు. ముఖ్యమంత్రి మౌనం ఈ దాడులను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందని అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా పాలిస్తానని ప్రమాణం చేసి, అందుకు విరుద్ధంగా రేవంత్ పాలన కొనసాగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ గూండాలు బరితెగించి దాడులు చేస్తున్నారని అన్నారు.రాష్ట్రం కంటే రాజకీయ ప్రయోజనాలే రేవంత్ రెడ్డికి ముఖ్యమయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మారుస్తున్నారని అన్నారు. మా ఓపికను బలహీనంగా తీసుకోవద్దని హెచ్చరించారు. ప్రశ్నిస్తే దాడులు చేయడం మంచిది కాదని హితవు పలికారు. ప్రజాస్వామ్య సూత్రాలను విస్మరించి.. విపక్ష నేతల అరెస్టు చుట్టే పోలీసుల్ని తిప్పడంతో రాష్ట్రంలో క్రైం రేట్ పెరిగిందని తెలిపారు. 23 శాతం క్రైం రేట్ పెరిగిందని.. మతకలహాలు కూడా పెరిగాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దాడుల సంస్కృతి మార్చుకుంటే కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. రాష్ట్రపతి పాలన పెట్టి అయినా రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు.



## భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా

# ఇండోనేషియా అధ్యక్షుడు..!

మొదటిపేజీ తరువాయి

హాజరుకానున్నట్లు తెలుస్తోంది. భారత్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. రిపబ్లిక్ డే వేడుకల ముఖ్య అతిథికి సంబంధించి ఎప్పుడైనా కొన్ని నెలల ముందే ప్రకటన వెలువడేది. కానీ ఈసారి మాత్రం ఇంకా ప్రకటన రాలేదు.ప్రబోవో సుబియాంటో న్యూఢిల్లీ పర్యటన తర్వాత పాకిస్థాన్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు గతంలో పాక్ మీడియా వెల్లడించింది. కానీ ప్రస్తుతం గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరుకాబోతున్న సుబియాంటో పాకిస్థాన్ పర్యటనను వాయిదా వేసుకున్నారని ఇండోనేషియా మీడియా చెబుతోంది. ముఖ్యంగా భారత్ సలహా మేరకే ఆయన ఇస్లామాబాద్ పర్యటనను వాయిదా వేసుకున్నారని సమాచారం. భారత పర్యటనలో భాగంగా సుబియాంటో ప్రధాని నరేంద్రమోదీతో విస్తృత చర్చలు జరిపే అవకాశం ఉంది.రెండు దేశాల మధ్య సత్సంబంధాలకు సంబంధించి కీలక నిర్ణయాలు కూడా తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా 1950 నుంచి భారత్ తన మిత్ర దేశాల అధినేతలను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది. గతేడాది ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్ ముఖ్య అతిథిగా రాగా.. 2023లో ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫట్టా ఎస్-సిసిని అతిథిగా వచ్చారు. 2021, 2022 సంవత్సరాల్లో కరోనా కారణంగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు అతిథులను ఆహ్వానించలేదు.అంతకుముందు 2020లో బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో, 2019లో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2018లో ఆసియా దేశాలకు చెందిన 10 మంది నాయకులు వచ్చారు. 2017లో అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ రాగా.. 2016లో ఫ్రెంచ్ అప్పటి అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హొలాండే, 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్‌లో

# ఎందుకు చేరారు..

మొదటిపేజీ తరువాయి

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గానికి ఏడాదికి రూ.1000 కోట్ల చొప్పున అప్పటి సీఎం కేసీఆర్ రూ.10,000 కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడకు ఏడాదికి రూ.1000 కోట్లు తీసుకురాగలుగుతారా ? అని ప్రశ్నించారు.రైతు భరోసా సాయం విషయంలో మాట మార్చిన కాంగ్రెస్ పార్టీలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు ? అని కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ప్రజలకు పనికిరాని పార్టీలోకి మారుడు ఎందుకు ? అని నిలదీశారు. కొంతమంది నాయకులు పార్టీ మారినా బీఆర్ఎస్‌తోనే ప్రజలు, కార్యకర్తలు ఉన్నారని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బాన్సువాడతోపాటు తెలంగాణ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేద్దాం అని ఆమె పిలుపునిచ్చారు.రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని రూ.12 వేలు ఇస్తున్నారని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోతల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని ఎద్దేవా చేశారు. రైతుల కోసం కేసీఆర్ పెట్టిన అన్ని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ధ్వజమెత్తారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. మహిళలకు, ఆటో డ్రైవర్లకు, కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిందని చెప్పారు.ఆటో డ్రైవర్లకు ఏడాదికి ఇస్తామన్న రూ.12 వేలను వెంటనే చెల్లించాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నదని అన్నారు. గత ఏడాది కాలంలో ఒక్క ప్రాజెక్టులో కూడా తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆరోపించారు. గురు కులాల్లో తిండి సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అనేక ప్రభుత్వ గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు మరణిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.మాజీ ఎంపీ మందా మృతి పట్ల ఎమ్మెల్సీ కవిత సంతాపం నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగర్ కర్నూల్ నుంచి నాలుగు సార్లు లోక్ సభకు ఎన్నికయ్యి రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. జగన్నాథం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# మంత్రి పొంగులేటికి తృటిలో తప్పిన ప్రమాదం..!

తెలుగు వెలుగు ప్రతినిధి



తెలంగాణ సమాచార, ప్రసారాలు, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. ఆదివారం రాత్రి వరంగల్ నుంచి ఖమ్మం వస్తుండగా తిరుమలాయపాలెం వద్ద మంత్రి ప్రయాణిస్తున్నకారు టైర్లు రెండు పేలిపోయాయి. దీంతో కారు అదుపు తప్పినా, డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో మంత్రి పొంగులేటికి ప్రమాదం తప్పింది. ఈ ఘటన తర్వాత మంత్రి పొంగులేటి ఎస్కార్ట్ వాహనంలో ఖమ్మం నగరానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో కారులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్లు బొర్రా రాజశేఖర్, తుళ్లూరి బ్రహ్మయ్య కూడా ఉన్నారు.

## బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి

# బిగ్ షాక్.

## 10 గ్రాముల రేటు ఎంతుందంటే?

తెలుగు వెలుగు ప్రతినిధి



దేశీయ మార్కెట్లో గోల్డ్ రేట్లు వరుసగా నాలుగో రోజూ పెరిగాయి. దీంతో మళ్లీ జీవనకాల గరిష్ఠాల వైపు బంగారం ధరలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. పెళ్లిళ్లు, పండుగలు, శుభకార్యాల్లో ముందుగా గుర్తొచ్చేది బంగారమే. ఎవరి తాహతకు తగ్గట్లు వారు బంగారం కొనుగోలు చేస్తారు. ఇటీవలి కాలంలో బంగారంపై పెట్టుబడులు సైతం భారీగానే పెరుగుతున్నాయి. బంగారంతో పాటు వెండికీ మంచి గిరాకీ ఉంటుంది. అందుకే గోల్డ్, సిల్వర్ లోహాల రేట్లు ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ముఖ్యం. ఇటీవలి కాలంలో ధరలు వరుసగా పెరుగుతూ కొనుగోలుదారులకు భయపెడుతున్నాయని చెప్పవచ్చు. ఈ కొత్త ఏడాదిలో ఒక్క రోజు మాత్రమే పసిడి ధరలు వరుసగా పెరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో జనవరి 12వ తేదీ ఆదివారం రోజున హైదరాబాద్ నగరంలో బంగారం రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.అంతర్జాతీయ మార్కెట్ల చూస్తే బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 2690 డాలర్లపైన ట్రేడింగ్ అవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ ధర ఔన్సుకు 30.43 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మరోవైపు మన ఇండియా రూపాయి విలువ జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది. డాలర్‌తో పోలిస్తే ఏకంగా 86.183 స్థాయికి దిగజారింది.

**హైదరాబాద్‌లో నేటి ధరలు..**

హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా నాలుగో రోజూ పెరిగాయి. ఈ కొత్త ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే తగ్గి మిగితా రోజులు పెరుగుతూనే వచ్చాయి. క్రితం రోజుతో పోలిస్తే ఇవాళ 22 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు రూ.150 పెరగడంతో రూ.73 వేల స్థాయికి చేరింది. ఇక 24 క్యారెట్ల బంగారం రేటు తులానికి రూ.170 పెరిగి 10 గ్రాములకు రూ.79 వేల 640 వద్దకు ఎగబాకింది. ఇక ఢిల్లీలో 22 క్యారెట్ల గోల్డ్ రేటు తులంపై రూ.150 పెరిగి రూ. 73 వేల 150 వద్దకు చేరింది. అలాగే 24 క్యారెట్ల పసిడి ధర రూ.170 పెరిగి రూ. 79 వేల 800 వద్దకు ఎగబాకింది.

## తెలుగు ప్రజలకు

# సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు..!

మొదటిపేజీ తరువాయి

గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంక్రాంతి పండుగ నాంది పలుకుతోందని అన్నారు.ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారందరికీ చేరాలనేది తన సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయంతో పాటు ఉపాధి కల్పన, పారిశ్రామిక రంగాలన్నింటా తెలంగాణ రాష్ట్రం తిరుగులేని పురోగమనం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి.. క్రౌడ్ ఫండింగ్ ప్రచారాన్ని

# ప్రారంభించిన

మొదటిపేజీ తరువాయి

పార్టీ పని తీరు, నిజాయితీ రాజకీయాలను కొనసాగించడంలో ఇది సహాయపడిందని ఆమె అన్నారు.మరోవైపు ఒక వీడియో క్లిప్‌ను కూడా ఎక్స్‌లో అతిషి పోస్ట్ చేశారు. 'గత ఐదేళ్లుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఇప్పుడు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న నాకు మీరు మద్దతుగా నిలిచారు. మీ ఆశీస్సులు, మద్దతు లేకుండా ఇవేవీ సాధ్యం కాదు' అని తన నియోజకవర్గం ప్రజలనుద్దేశించి అన్నారు.కాగా, 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికలు జరుగుతాయి. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

## పదవీకాలం పొడిగింపు

# సరికాదు..

మొదటిపేజీ తరువాయి

దేశంలో ప్రతిభ పుష్కలంగా ఉందని పేర్కొన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లలో నియామకాలు ప్రాపకం, పక్షపాతంతో జరగవద్దని ఆయన అన్నారు. నిర్దిష్ట భావజాలం లేదా వ్యక్తులతో సంబంధం ఉన్న వారు కమిషన్ చైర్మన్, సభ్యులుగా ఉండొద్దని, ఇలా ఉండటం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీయడమేనని పేర్కొన్నారు. దేశంలో పేపర్ లీకేజీ అనేది పరిశ్రమగా, వ్యాపారంగా మారిందని.. ఈ ప్రమాదాన్ని అరికట్టాలని ఆయన సూచించారు

## రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ దాకా ఒక్కరైనా

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారా? :

మొదటిపేజీ తరువాయి

ఉపాధిలో 90 లక్షల మందికి ఎగ్గొట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. ఒక ఎకరం భూమి ఉన్న వారిని కూడా రైతులుగా గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమి ఉన్నోళ్లకు నష్టం.. భూమి లేనోళ్లకు లాభం కలిగించేలా సర్కారు చర్యలు ఉన్నాయని విమర్శించారు. ఉపాధి హామీలో మట్టిపనికి పోయేటోళ్లకు నష్టం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపాదనలు చేసేటప్పుడు కనీస సోయి లేకుండా పోయిందని.. మెడమీద తలకాయ ఉన్నోళ్ళు ఇట్లా చేస్తారా అని అన్నారు. మట్టిపనికి పొయెటోల్లంతా కూలీలే.. వారందరికీ వ్యవసాయ కూలీలుగా గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.కనపడ్డ దేవుళ్ళందరి మీద ఒట్టు పెట్టి సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ అన్నాడని.. ఏడాది గడిచినా ఇంతవరకు రైతు రుణమాఫీ కాలేదని హరీశ్‌రావు గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి బుకాయింపులు మాని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గుండాలతో కొట్టించుడు, చిల్లరగాల్లతో తిట్టించుడు మానుకోవాలని హితవు పలికారు. అడుగడుగునా దగాతో రైతుల్ని నట్టేట ముంచారని మండిపడ్డారు. అసెంబ్లీ లో చెప్పిన మాటలు కూడా తప్పుతున్నారని అన్నారు. పది పంటలకు బీమా అని చెప్పి ఒక్క పంటకే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని చెప్పారు. ఎన్నికల ముందు ఓట్లు గల్లల వేసుకోవడానికి ఇచ్చిన ప్రధానమైన ఐదు హామీలు కాంగ్రెస్ నెరవేర్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## మోదీ మాటలు

# నష్ట నివారణ కోసమే

మొదటిపేజీ తరువాయి

జెరోడా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ..తానూ మనిషినే, మానవులంతా చేసినట్టుగా, తాను కూడా తప్పులు చేశానని, తానేమీ భగవంతుడ్ని కాదు కదా! అని అన్నారు. ప్రధాని ఇంటర్వ్యూపై శనివారం కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. నష్ట నివారణ చర్యల్లో భాగంగా ప్రధాని మాటలు ఉన్నాయని జైరామ్ రమేశ్ విమర్శించారు. 'ఇదే వ్యక్తి (ప్రధాని మోదీ) 8 నెలల క్రితం తనను తాను దేవుడి ప్రతినిధిగా చెప్పుకున్నారు. తాను మానవుడిగా పుట్టినప్పటికీ, దేవుడి దూతగా ప్రకటించుకున్నారు. తనకు మానవ జన్మ నుంచి కాదు, దేవుడి నుంచి శక్తి వచ్చిందన్నారు. ఈ వ్యాఖ్యలపై ప్రధాని ఇప్పుడు నష్ట నివారణ చర్యలకు దిగారు. అందులో భాగంగానే తానూ అందరిలాంటి మనిషినేనని వివరణ ఇచ్చుకున్నారు' అని జైరామ్ రమేశ్ తన సందేశంలో పేర్కొన్నారు. 'నేను భగవంతుడినేమీ కాదు.. మానవ మాత్రుడినే. నేను జీవితంలో దుర్దుదేశంతో తప్పులు చేయలేదు. అయితే పొరపాట్లు చేసుండొచ్చు' అని మోదీ ఇటీవల అన్నారు.

## భారత్ తరపున ట్రంప్

# ప్రమాణస్వీకారానికి వెళ్లనున్న

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా అమెరికా నూతన పాలకవర్గంతో ఆయన చర్చలు జరుపుతారని అన్నారు. అదేవిధంగా ట్రంప్ ప్రమాణస్వీకారానికి హాజరయ్యే ఇతర దేశాల అధినేతలతో కూడా జైశంకర్ చర్చించే అవకాశం ఉందని చెప్పారు.ఇటీవల జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించినట్లు ఈ నెల 6న అమెరికన్ కాంగ్రెస్ సర్టిఫై చేసింది. ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్‌కు 312 ఎలక్టోరల్ ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థి, డెమోక్రాట్స్ అభ్యర్థి, అమెరికా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలాహారిస్‌కు 226 ఓట్లు వచ్చాయి. కాగా ట్రంప్‌పై కమలాహారిస్‌కు బదులుగా తాను పోటీచేసి ఉంటే గెలిచేవాడినని ఇటీవల అమెరికా అధ్యక్షుడు బైడెన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.

# ఇంత దురహంకారం మంచిది కాదు..

మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది జనవరి 6న అసెంబ్లీలో ప్రసంగించకుండా గవర్నర్ వెళ్లిపోయినప్పటి నుంచి ప్రభుత్వానికి, రాజ్‌భవన్‌కు మధ్య ఈ వివాదం నడుస్తోంది.జనవరి 6న తమిళనాడు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ముందు తమిళనాడు రాష్ట్ర గీతం ఆలపించారు. ఆ తర్వాత జాతీయగీతం కూడా ఆలపించాలని గవర్నర్ కోరగా ప్రభుత్వం నిరాకరించింది. దాంతో అందుకు నిరసనగా గవర్నర్ ప్రసంగం చేయకుండానే అలిగివెళ్లిపోయారు. దీనిపై సీఎం ఎంకే స్టాలిన్ మాట్లాడుతూ.. గవర్నర్ తీరు 'పిల్ల చేష్ట' అని ఎద్దేవా చేశారు. తమిళనాడు సాంప్రదాయం ప్రకారం గవర్నర్ ప్రసంగానికి ముందు రాష్ట్ర గీతం, ప్రసంగం తర్వాత జాతీయ గీతం ఆలపిస్తారని చెప్పారు.కానీ, గవర్నర్ మాత్రం ప్రసంగానికి ముందు, తర్వాత కూడా జాతీయ గీతాన్ని ఆలపించాలని డిమాండ్ చేయడం రాష్ట్ర సాంప్రదాయానికి విరుద్ధమని స్టాలిన్ అన్నారు. గవర్నర్ చర్యను సీఎం స్టాలిన్ 'పిల్ల చేష్ట' గా అభివర్ణించడంపై గవర్నర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ఇంత దురహంకారం మంచిది కాదని వ్యాఖ్యానించారు. తన ప్రసంగానికి ముందు జాతీయ గీతం ఆలపించకుండా తమిళనాడు అసెంబ్లీలో జాతీయగీతాన్ని, రాజ్యాంగాన్ని అవమానించారని విమర్శించారు.జాతీయ గీతాన్ని ఆలపించడం, గౌరవించడం దేశంలోని ప్రతి పౌరుడి విధిగా రాజ్యాంగం చెబుతోందని, కానీ తమిళనాడు సర్కారు రాజ్యాంగాన్ని ఖాతరు చేయలేదని ఆరోపించారు. కాగా 2021 నుంచి కూడా తమిళనాడు ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. గతంలో కూడా గవర్నర్ ప్రభుత్వ ప్రసంగ ప్రతిని స్కిప్ చేస్తూ చదవడం వివాదాస్పదమైంది. దాంతో గవర్నర్ కేంద్ర ప్రభుత్వ అధికార ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారని డీఎంకే ఆరోపిస్తున్నది.

స్వామి వివేకానంద చూపిన మార్గంలో

# యువత ముందడుగు వేయాలి...

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి

స్వామి వివేకానంద చూపిన మార్గంలో యువత ముందడుగు వేయాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద నగర్ చౌరస్తా వద్ద గల వివేకానందుని విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లీ వివేకానంద నగర్ కాలని జాతీయ రహదారి పై ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యుల తో కలిసి ఘనంగా నిర్వహించారు.స్వామి వివేకానంద విగ్రహానికి వడ్డేపల్లి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప రచయిత, హిందూ మత ఉపాధ్యాయుడు పాశ్చాత్య ప్రపంచానికి వేదాంత మరియు యోగ పరిచయంలో అతను ఒక కీలక వ్యక్తిఅని తెలియజేశారు. అలాగే జాతీయ యువజన దినోత్సవన్నీ పురస్కరించుకొని యువతకు సందేశం ఇస్తూ ఏదైనా సాధించగలిగిన శక్తి మరియు సృష్టించగలిగిన శక్తి భారతదేశ యువతలో ఉందనీ మరి ఈరోజు మన యువత పాశ్చాత్య సంస్కృతి పట్ల ఆకర్షితులై, శత్రు దేశాల యొక్క కుట్రలకు మోసపోయి మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి యొక్క జీవితాన్ని వినాశనం చేసుకుంటున్నార నీ ఆవేదన వ్యక్తం చేశారు. స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని వారి మార్గదర్శకాల్లో నడుస్తూ దేశ భవిష్యత్తును కాపాడుతూ, ప్రపంచా నలుమూలల భారతదేశ ఖ్యాతిని చాటుతు పెద్ద ఎత్తున ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన నీ అన్నారు. అదేవిధంగా భారతదేశ యువతకు స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు, జిహెచ్ఎంసి సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ సీఎల్పీ నేత పి జనార్దన్ రెడ్డి జయంతి వేడుకలు...

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

మాజీ సీఎల్పీ నాయకుడు మాజీ మంత్రి పి జనార్దన్ రెడ్డి జయంతి వేడుకలు కూకట్పల్లి నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా జరిగాయి. బాల నగర్ లో పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్ ఆధ్వర్యంలో మరియు మూసాపేట్ ఎమ్మెస్ నారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పిజెఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం తపించిన విజయం కోసం నిలిచిపేదల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం సమాజాభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. బాలనగర్ మరియు మూసాపేట లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, నాయకులు, మైనారిటీ నాయకులు, సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు కార్యకర్తలు పెద్ద ఎత్తున , పాల్గొన్నారు.



## ప్రజలకు ఉపయోగకరంగా మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం..

### కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

ప్రజలకు ఉపయోగకరంగా మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపడుతున్నామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను, రూ.1 కోటి రూపాయల అంచనా వ్యయం తో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో జరుగుతున్న చిల్డ్రన్ పార్క్ సుందరి కరణ, ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగులతో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుదని అన్నారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, కాశినాథ్ యాదవ్, భాస్కర్, మహేష్, సంతోష్ బిరాదర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ మోడల్ ఇంటిని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

తెలుగు వెలుగు కూసుమంచి

కూసుమంచి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని, ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కూసుమంచి మండలం కాంగ్రెస్ నాయకులు..




## సర్వమత సమానత్వం, పరమత సహనం ప్రబోధించిన ఫిలాసఫర్ స్వామి వివేకానంద తన అద్భుత ప్రసంగాలతో యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించిన స్ఫూర్తి ప్రదాత

### సంగారెడ్డి జిల్లా టి,పి,ఎఫ్,టి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని టి,పి,ఎఫ్,టి జిల్లా నాయకులు సంగారెడ్డి లోని %×దీ% వద్ద గల వివేకానంద విగ్రహాన్ని సందర్శించి పూలమాలలతో ఆయనకు నివాళి అర్పించారు.అనంతరం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి స్వామి వివేకానంద జీవిత విశేశాలపై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా టి,పి,ఎఫ్,టి జిల్లా అధ్యక్షులు %వీ%. సోమ శేఖర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు తిరిగి సర్వ మత సమానత్వాన్ని పరమత సహనాన్ని ప్రచారం చేసిన తత్వవేత్త స్వామి వివేకానంద అని అన్నారు. అదేవిధంగా తన అద్భుత ప్రసంగాలతో యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి లక్ష్యం చేరుకునేలా స్ఫూర్తి నింపిన మహనీయుడని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద విద్య గురించి అనేక సందర్భాల్లో మాట్లాడుతూ విద్య అనేది మనుషుల్ని తయారు చేసేదిగా, జాతిని నిర్మించేదిగా ఉండాలని కేవలం పుస్తకాలను వల్లే వేసేదిగా ఉండరాదని అభిప్రాయ పడ్డారని.ఈ కార్యక్రమంలో టి,పి,ఎఫ్,టి జిల్లా అధ్యక్షులు సోమ శేఖర్, ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్ సుభాష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు విజయ భాస్కర్, జిల్లా కార్యదర్శులు అశోక్, రవీందర్, శ్రీనివాస చార్యులు, మునిపల్లి మండల అధ్యక్షులు నీలి లక్ష్మణ్, చౌటకూర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, సదాశివ పెట్ మండల అధ్యక్షులు శివశంకర్, పల్కల్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు







## ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన

### వివేకానంద గొప్ప తత్వ వేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి..

### నీలం మధు ముదిరాజ్.

తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 12

యువతకు స్వామి వివేకానంద చూపిన మార్గం అనుసరణీయం : నీలం మధు ముదిరాజ్..

నేటి యువత స్వామి వివేకానందను చూసి నేర్చుకోవాల్సింది, అనుసరించాల్సింది ఎంతో ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చిట్కుల్ లోని %గ్లాసా% స్కూల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రపంచ దేశాలు గుర్తింపు పొందిన తత్వ వేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి పొందారని ఆయన తెలిపారు, దేశ భవిష్యత్తు యువతతోనే ఉందని ఆయన చెప్పిన మాటలు అక్షరాల సత్యం అని ఆయన తెలిపారు. అన్ని భాషల్లో అనర్గళంగా మాట్లాడి సందేశం ఇచ్చే ప్రముఖ వ్యక్తిగా నిలిచారన్నారు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్తగా కూడా అనేక సందర్భాల్లో ఆయన కలంతో హిందూత్వాన్ని చాటి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు..



## స్వామి వివేకానంద జయంతిలో పాల్గొన్న

### ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ సి.అంజిరెడ్డి మరియు బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 12

స్వామి వివేకానంద 162 జయంతి సందర్భంగా పఠాన్ చెరు డివిజన్ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొని వివేకానంద విగ్రహానికి నివాళ్ళు అర్పించినఉమ్మడి మెదక్-కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్ బీజేపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి.డాక్టర్ సి.అంజిరెడ్డి మరియు బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ప్రధాన కార్యదర్శి కొల్కూర్ రాజశేఖర్ రెడ్డి . జిన్నారం మండల అధ్యక్షులు జగన్ రెడ్డి , సీనియర్ నాయకులు రాజీ రెడ్డి , మురలీధర్ వర్మ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ యాదవ్ , నాగసానీ బాల్ రాజ్ శివకుమార్ , విష్ణు ముదిరాజ్ , నెమలి శ్రీనివాస్ , జీవన్ సింగ్ , మల్లేశం మరియు బీజేపీ బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

### - తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

ఉయ్యూరులో సుధీర్ అండ్ వంశీ గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా మొదలైన సంక్రాంతి సంబరాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ముత్యాల ముగ్గులు, భోగి మంటలు, గంగిరెద్దులు, హరిదాసులు, బొమ్మల కొలువు, గాలిపటాలు, కర్ర సాము, కోలాటం, కోడిపుంజుల ప్రదర్శన, గొర్రెపోతుల ప్రదర్శన, పాల పొంగళ్ళు అన్ని పరిశీలించి సంబరాలను ప్రారంభించిన వై.వీ.బి. రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ...బి మన తెలుగింటి సాంప్రదాయాలు ఉట్టి పడేవిధంగా ఈరోజు ఇంత చక్కగా సంబరాలు నిర్వహిస్తున్న సుధీర్ అండ్ వంశీ గ్రూప్ యాజమాన్యం వారు నూకల వెంకట శేషగిరిరావు, సాంబశివరావు, సుధీర్ మరియు వంశీ గార్లను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నానని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా మన భావితరాల వారికి సంక్రాంతి పండుగ గొప్పతనం తెలియజేయడమే కాకుండా మన సాంప్రదాయాల్ని వారికి నేర్పిన వారం అవుతామని , అలాగే ముందుగా తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాజేంద్రప్రసాద్ గారు అన్నారు.ఈ కార్యక్రమంలో వెంట్రప్రగడ బాబ్జి, కుటుంబరావు, వెంట్రుప్రగడ ఆంజనేయులు, నెల్లీ రాంబాబు, పోగిరి రాము తదితరులు పాల్గొన్నారు





# రైల్వే ఉద్యోగి ఠాగూర్ ఆదర్శంగా తీసుకోవాలి

తెలుగు వెలుగు కూసుమంచి

ప్రముఖ సామాజిక సేవకుడు...రైల్వే డిపార్ట్మెంట్ లో ఉన్నత ఉద్యోగం చేస్తున్న..నిరుద్యోగులకు, యువతకు ఆదర్శప్రాయుడు..సామాన్యుల ఆపద్బాంధవుడు...టైగర్ దాసోజు రవీంద్రనాథ్ ఠాగూర్ కు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఘన సన్మానం...



## నిరుద్యోగ యువత రైల్వే ఉద్యోగి ఠాగూర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

:బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

కూసుమంచి న్యూస్:తెలుగు వెలుగు ప్రతినిధి

దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి,కేంద్ర ప్రభుత్వ సంస్థ దక్షిణ మధ్య రైల్వేలో సూపరింటెండెంట్ గా ఉద్యోగం సాధించి కూసుమంచి పేరు ప్రఖ్యాతలు ఇనుమడింప చేసిన దాసోజు రవీంద్ర నాథ్ ఠాగూర్ నిరుద్యోగ యువతకు స్ఫూర్తిదాయమని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు.స్వామి వివేకానంద జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన జాతీయ యువజనోత్సవం సందర్భంగా రవీంద్రనాథ్ ఠాగూర్ కి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓ వైపు ఉద్యోగం చేస్తూనే,మరోవైపు సామాజిక కార్యక్రమాలు చేస్తూ సమాజంలో బాధ్యత గల పౌరునిగా నిలిచారని తెలిపారు.సామాన్య కుటుంబంలో జన్మించి కష్ట నష్టాలను ఎదుర్కొని స్వయంకృషితో ఉన్నత స్థానానికి చేరుకున్నారన్నారు.నిరుపేదలకు ఆర్థిక సాయం,విద్యార్థులకి గురుకుల,నవోదయ వంటి పోటీపరీక్షల శిక్షణ అందించి ప్రజల మన్ననలు పొందారన్నారు.అంతే కాకుండా నిరుద్యోగ యువతకు దిక్సూచిగా స్థానిక గ్రంథాలయంలో పలు రకాల పోటీ పరీక్షల పుస్తకాలను తోటి స్నేహితులతో కలిసి వితరణగా అందించి ప్రత్యేక స్థానం సంపాదించారని ఉపేందర్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోవింద వెంకట్,కొక్కిరేణి నరేష్,విక్రమ్,గుండా విజయ్ పాల్ రెడ్డి,పిట్టల వేణు,అర్వపల్లి ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి గ్రామీణ ఎస్ ఐ పి రవీందర్

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి



వివాదాలకు, గొడవలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంతో ఉత్సవాలు జరుపుకోవాలి అని కోరారు. ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు, మహిళలను గౌరవించాలి, ఉత్సవాల నిర్వహణలో, సంప్రదాయ పండుగల ఏర్పాట్లలో యువత ఆదర్శంగా ఉండాలి అని అన్నారు.సంక్రాంతి ముగ్గులు వేసే సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి, అపరిచితులు అడ్రస్ అడుగుతూ, మాట కలుపు ఏమార్చి మహిళా మెడలో నుండి అభరనాలు దొంగలించే అవకాశం ఉన్నది కావున మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. అనుమానితులు ఉంటే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి అని కోరారు. దూరప్రాంతాలకు వెళ్ళేవారు ఇంటికి భద్రంగా తాళం వేయాలి, పొరుగు వారికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి, తాళం వెంట తీసుకెళ్లాలి, విలువైన వస్తువులు అభరానాలు నగదు భద్రపరచుకోవాలి అని కోరారు. సీసీటీవీ కెమెరాలు ఉంటే మొబైల్ కు అనుసందానం చేసుకోవాలని గ్రామీణ ఎస్ ఐ పి రవీందర్ కోరారు

## శ్రీరామ భక్తబృందం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ...

ర్యాలీలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

అయోధ్య శ్రీ బాలరాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన తొలి వార్షికోత్సవము సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం కూకట్పల్లీ శ్రీరామ భక్త బృంధం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రతి ఒక్కరిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని వందల సంవత్సరాల హిందువుల పోరాట ఫలితం మరియు నరేంద్ర మోడీ దృఢ సంకల్పంతో ఈ మహత్కార్యం సాధ్యమై అయోధ్యలో భవ్య మందిరం నిర్మాణం పూర్తిచేసుకుని బాల రాముని దివ్యదర్శనము గావిస్తున్నామని హిందువుల ఐక్యత వర్ధిల్లాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, స్థానికులు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# వెల్మెల గిరిజనుల భూముల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

వెల్మెల గిరిజనుల భూ అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులను విధుల నుండి తొలగించాలి

ప్రభుత్వాలు మారిన పేదల భూములు దోచుకునే పద్ధతి మారలేదు

సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి






పేద గిరిజనుల భూములు లాక్కొని బడా బాబులకు ఇవ్వడం మేనా... ప్రజా పాలన అంటే..కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ వెలిమెల గిరిజనుల భూముల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని, గిరిజనుల భూ అక్రమాలకు పాటుపడిన రెవెన్యూ అధికారులను విధుల నుండి వెంటనే తొలగించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కార్యకర్తల సమావేశం సంగారెడ్డిలోని సంగం జిల్లా కార్యాలయంలో జరిగింది సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ రాంచంద్రాపూర్ మండలం వెల్మెల తాండ గిరిజనుల భూములను బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టడం దారుణం అని అన్నారు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 362 364 లో గల భూముల్లో గిరిజనులు 80 సంవత్సరాలుగా సాగు చేసుకుంటు బతుకుతున్నారు ప్రభుత్వాలకు అధికారులకు విన్నవించుకున్న వారి చుట్టు ప్రదక్షిణలు చేసిన పట్టాలు మాత్రం ఇవ్వలేదని అన్నారు 2024 డిసెంబర్ నెలలో బడాపర్ సమ్మెకు వేతులకు గిరిజనుల భూముల్ని కొత్తగా 12 సర్వే నెంబర్లను సృష్టించి వారికి రిజిస్ట్రేషన్లు చేసియడం దుర్మార్గమని అన్నారు కాకులను కొట్టి గద్దలకు వేయడం అంటే ఇదేనేమో అన్నారు పేద గిరిజనుల భూములు లాక్కొని బడా బాబులకు ఇవ్వడమేనా ప్రజా పాలన ప్రభుత్వం...? ప్రభుత్వాలు మారిన దళితులు గిరిజనులు బలహీన వర్గాల పేదల నుండి భూములు లాక్కోవడం మారలేదని అన్నారు బడా బాబులకు కట్టబెట్టిన భూముల రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలని, తిరిగి ఆ భూములను గిరిజనులకు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గిరిజనులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో గిరిజనులకు అండగా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు..ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రైతుభరోసా మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం..!!

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

హైదరాబాద్: రైతుభరోసా మార్గదర్శకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 26 నుంచి ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా పెట్టుబడి సాయం పంపిణీ చేయనున్నారు.భూభారతిలో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకే ఈ సాయం దక్కనుంది. భూవిస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు దీన్ని అందించనున్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులకు కూడా సాయం అందజేస్తారు. సాగుయోగ్యం కాని భూములను రైతుభరోసా నుంచి తొలగించనున్నారు. ఫిర్యాదుల పరిష్కారం బాధ్యత కలెక్టర్లకు అప్పగించారు. రైతుభరోసా ఉత్తర్వులను ప్రభుత్వం తెలుగులో జారీ చేసింది....




## చిన్నారి వేదశ్రీ చెవులు కుట్టుట వేడుక ఘనంగా నిర్వాహణ

ఉసిరికాయపల్లి మైసమ్మ గుడి ప్రాంగణంలో సంబుర వాతావరణం

ఖమ్మం తెలుగు వెలుగు బ్యూరో

తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్టీఐ కమిషనర్ డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్ తనయా చిరంజీవి వేదశ్రీ చెవులు కుట్టుట వేడుక ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలోని ఉసిరికాయపల్లి కోట మైసమ్మ గుడి ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా జరిగింది.

**ప్రజా ప్రతినిధుల ఆశీర్వచనాలు**

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషనర్ నినావత్ రాంబాబు నాయక్ చిన్నారి వేదశ్రీకి ఆశీర్వచనాలు అందజేశారు.

ఇల్లందు డిఎస్పి నూనవత్ చంద్రభాను, ఇల్లందు మున్సిఫ్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్య రవి నాయక్ సహా ఇతర ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు.

**సాంప్రదాయ భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

ఉసిరికాయపల్లి గ్రామస్తులు ఈ వేడుకను మరింత ప్రత్యేకంగా మార్చుతూ సంప్రదాయ భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సందడి వాతావరణం నెలకొంది.

**గ్రామస్థుల ఉత్సాహం, ప్రముఖుల హాజరు**

ఈ కార్యక్రమానికి బోడా సెత్రం, గుగులోతు నారాయణ, బానోతు రామ్మూర్తి, మాజీ ఎంపీపీ దేవ్లా నాయక్, సొసైటీ చైర్మన్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు హాజరై వేడుకను ఆభరణంగా మార్చారు.

**ఉజ్వల భవిష్యత్తు ఆశీర్వాదాలు**

చిన్నారి వేదశ్రీ భవిష్యత్తు తేజోవంతమయ్యేలా అనేక మంది ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామస్థులు మరియు అతిథుల సమక్షంలో వేడుక ఆనందోత్సాహంగా సాగింది.





## ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పి డి.జానకి,

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి



వివాదాలకు, గొడవలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంతో ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు, మహిళలను గౌరవించాలి, ఉత్సవాల నిర్వహణలో, సంప్రదాయ పండుగల ఏర్పాట్లలో యువత ఆదర్శంగా ఉండాలి అని అన్నారు.సంక్రాంతి ముగ్గులు వేసే సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి, అపరిచితులు అడ్రస్ అడుగుతూ, మాట కలుపు ఏమార్చి మహిళా మెడలో నుండి అభరనాలు దొంగలించే అవకాశం ఉన్నది కావున మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. అనుమానితులు ఉంటే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి అని కోరారు. దూరప్రాంతాలకు వెళ్ళేవారు ఇంటికి భద్రంగా తాళం వేయాలి, పొరుగు వారికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి, తాళం వెంట తీసుకెళ్లాలి, విలువైన వస్తువులు అభరానాలు నగదు భద్రపరచుకోవాలి అని కోరారు. సీసీటీవీ కెమెరాలు ఉంటే మొబైల్ కు అనుసందానం చేసుకోవాలని తెలిపారు

## ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారికి శుభాకాంక్షలు చెప్పిన జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవ్ రావు మరియు ఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 12

నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారి నివాసంలో ఆదివారం రోజున సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవ్ రావు మరియు నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి గార్లు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారితో వారి నివాసంలో భేటీ అయి వారికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు



## గురుకుల విద్యాసంస్థల ప్రవేశ పరీక్షల పోస్టర్ ను ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 12 తెలుగు వెలుగు :

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని తెలంగాణ గురుకుల విద్యాసంస్థల ప్రవేశ పరీక్షల పోస్టర్ ను రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరించారు. రాష్ట్రంలో 2025 2026 విద్య సంవత్సరానికి 5 వ తరగతి కి ఎస్సీ, ఎస్టీ,బీసీ, జనరల్ గురుకులలో అలాగే ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6 వ తరగతి నుండి 9వ తరగతికి గల బ్యాక్ లాగ్ ఖాళీలాలకి జరుపు ప్రవేశ పరీక్షకి అర్హతగల విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం పరుచుకొని ఉన్నత విద్యావంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.క్యాంపు ఆఫీస్ లో జరిగింది.ఈ కార్యక్రమంలో మోమిన్ పెట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ ప్రిన్సిపాల్ సిహెచ్ఉషా కిరణ్ బట్వరం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ సునిత తదితరాలు పాల్గొన్నారు.



తెలుగు-వెలుగు
13 సోమవారం జనవరి 2025

# ఈనెల 15న బిఎస్పి అధినేత మాయావతి జన్మదిన వేడుకలు.

**తెలుగు వెలుగు స్టాపర్ జగిత్యాల జిల్లా: 12 జనవరి**



ఈనెల 15న బహుజన సమాజ్ పార్టీ అధినేత మాయావతి జన్మదిన వేడుకలు జగిత్యాల పార్టీ కార్యాలయం నిర్వహిస్తున్నట్లు బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు బిరుదుల లక్ష్మణ్( న్యాయవాది ) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను కలుపుకొని బహుజన రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తున్న బీఎస్పీ పార్టీ అధినేత జన్మదిన వేడుకలు జరుపుకుంటామని బిఎస్పి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రెడ్డి సంఘం అధ్యక్షుడిగా నోముల రాంరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక.

**కొడిమ్యాల:జనవరి12(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామంలో ఆదివారం రెడ్డి సంఘం వార్షిక సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా సంఘం కోసం కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవడానికి సంఘ సభ్యులు అంతా హాజరయ్యారు చెప్యాల గ్రామం రెడ్డి సంఘం అధ్యక్షుడిగా నోముల రాంరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సభ్యుల మద్దతుతో నోముల రాంరెడ్డి సంఘ అధ్యక్షుడిగా సభ్యుల కరతాల ధ్వనుల మధ్య ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆయన ఎన్నో సంవత్సరాలుగా టీచర్ వృత్తిలో కొనసాగుతూ సమాజ సేవలో నిరంతరంగా పని చేస్తూ,అందరి మన్ననలు పొందారు. నోముల రామ్ రెడ్డి నాయకత్వంలో సంఘం మరింత శక్తివంతంగా అభివృద్ధి చెందుతుందనే నమ్మకం అందరిలో కనిపించింది.ఏకగ్రీవంగా ఎంపికైన వెంటనే, సభకు హాజరైన సభ్యులు ఆయనను అభినందిస్తూ పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షుడు నోముల రాంరెడ్డి మాట్లాడుతూ,ఈ బాధ్యత నాపై పెట్టిన నమ్మకానికి కృతజ్ఞతలు. సంఘం యొక్క అన్ని సభ్యుల సంక్షేమం కోసం నా వంతు కృషి చేస్తాను. మనం కలిసి పనిచేస్తే, మరిన్ని మంచి పనులు చేయగలుగుతాం" అని తెలిపారు. ప్రతిఒక్కరూ సంఘం లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసేందుకు సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం నూతన ఆశలతో, ఉత్సాహంతో ముగిసింది.రెడ్డి సంఘం సభ్యులు ఈ కొత్త నాయకత్వంతో భవిష్యత్తులో మరింత శక్తివంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ముందుకు సాగుతారని నమ్మకం వ్యక్తమవుతోంది.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన

### పట్నం మాణిక్యం డిసిసిబి వైస్ చైర్మన్ ఉమ్మడి మెదక్ జిల్లా

**సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం నాడు సంగారెడ్డి మండలం పసల్వాది గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి జాతీయ యువజన దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసిన.శ్రీ పట్నం మాణిక్యం డిసిసిబి వైస్ చైర్మన్ ఉమ్మడి మెదక్ జిల్లా మరియు గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఖేడ్ ఎమ్మెల్యే స్వగృహంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

### డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, మరియు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 12**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి గారి నివాసంలో ఆదివారం రోజున కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా కార్యకర్త మధ్యలో నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు వారి సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద రాజేష్, మాజిద్ రామకృష్ణ, నర్సింలు, కౌన్సిలర్లు, తహేర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,పండరి రెడ్డి ముంతాజ్ సెట్, మాణిక్యం,మాజీ ఎంపీటీసీ లు, శ్రీకాంత్ పిఏసిఎస్ ఛైర్మెన్, దిగంబర్ రెడ్డి, గుండె రావు పాటిల్ మాజీ సర్పంచ్ లు,జీవుల నాయక్ మాజీ ఎంపీపీ,శ్రీమతి భవాని మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు,సిద్దా రెడ్డి యూత్ కాంగ్రెస్ నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు, బి రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు,ఆకాశరావు పాటిల్ మనుర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,శంకర్ ముదిరాజ్, దిల్ ధర్ ఖాన్, కిషన్ నాయక్, శంకర్ నాయక్,శ్రీనివాస్ నాయక్,వగ్గు శంకర్, సంగ్రామ్ నాయక్,దుర్గయ్య, నెహ్రూ నాయక్,పెద్ద సాయిలు, చందర్ రావు,వీరన్న,పండరి,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.

**కొడిమ్యాల:జనవరి12(తెలుగు వెలుగు)**

కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయితీ ఆవరణలో ఆదివారం రోజున జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా స్వాతి కి 5,000/-రూపాయలు,రెండవ బహుమతి మంద సౌందర్యకు 3,000/- రూపాయలు ఇచ్చారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు కన్సలేషన్ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సౌదం సందీప్,నిర్వహకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్,బారాస మండల అధ్యక్షుడు పులి వెంకటేష్, నాయకులు స్వామి,ముమ్మాడి స్వామీ,కొండూరి రాజేష్,పాశం కిషన్ రెడ్డి,కంచర్ల రవి,సాయి, నాగార్జున,మంద శ్రీను, జలంధర్,లక్ష్మణచారి,ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి వేడుకలు.

### :- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి.

**తెలుగు వెలుగు స్టాపర్ జగిత్యాల జిల్లా : జనవరి 12**

సూర్యుడు ప్రతిరోజు అస్తమిస్తున్నప్పటికీ ఈ అక్షర సూర్యుడు మాత్రం ప్రతిరోజు వారి కవితల రూపంలో ఉదయిస్తూనే ఉంటాడని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. జగిత్యాల పట్టణం లో కవి, చిత్రకారుడు, ఫోటోగ్రాఫర్ గా చివరి క్షణాల వరకు సమాజం కోసం పోరాడిన ప్రజా కళాకారుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,పద్మశాలి సంఘం అధ్యక్షులు బోగ గంగాధర్, సింగం పద్మ,ఆముదరాజు,సాంబారి కళావతి, పద్మశాలి బోగ రాజు,గదాసు రాజేందర్,పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిసెట్టి మమత,తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద గారి జయంతి వేడుకల్లో పాల్గొన్నా

### ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 12**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు మున్సిపల్ కార్యాలయంలోని స్వామి వివేకానంద గారి విగ్రహానికి పూలమాలవేసి స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా వారికి నివాళు లర్పించారు.అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద గారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే అన్నారు స్వామి వివేకానంద గారు మన దేశభక్తి గురించి మరియు దేశ సంస్కృతి గురించి అనేక ఇతర దేశాలలో మన దేశం గొప్పతనం గురించి ఎంతో చక్కగా వివరించారు వారి జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవంగా నేడు మనం జరుపుకుంటున్నాము అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద రాజేష్ చౌహాన్, రామకృష్ణ, మాజిద్ నర్సింలు, కౌన్సిలర్లు,ఆకాశ్ రావు పాటిల్ మనుర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, చంద్రశేఖర్, మధుసూదన్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు





# స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం లో పాల్గొన్న ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు.

**సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:-**

యువత కు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద జయంతి శుభ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా జయంతి కార్యక్రమం జరుపుకున్న ఫోరమ్ నాయకులు ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ స్వామి వివేకానంద అతి చిన్న వయసు లో భారతీయ ఆధ్యాత్మిక విలువలు మరియు యువత చైతన్య స్ఫూర్తి ని ప్రపంచంలో ని అనేక దేషాల ముందు తన ప్రసంగాల ద్వారా భారతీయ ఆధ్యాత్మిక విలువలు యువత చైతన్యం, కర్తవ్య దీక్షలను ప్రచారం చేసిన మహనీయుడు అని. స్వామి వివేకానంద దేశ వ్యాప్తంగా తిరిగి పేదరికం, అజ్ఞానం రూపు మాపెందుకు తన మేధస్సు ద్వారా అనేక పరిష్కార మార్గాలు చూపిన గొప్ప స్ఫూర్తి ప్రధాత అన్నారు. యువత స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్షంగా తీసుకోని తమ చుట్టూ ఉన్న సామాజిక సమస్యలపట్ల స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపా ధ్యక్షులు సజ్జద్ ఖాన్, సహా కార్యదర్శి పాండు రంగం, కార్యవర్గ సభ్యులు తిమ్మా గాళ్ళ రాజు, సాయి వరాల, బంజారా నాయకులు బాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



### ఘనంగా స్వామి వివేకానంద

# జయంతి వేడుకలు.

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**తెలుగు వెలుగు ప్రతినిధి జగిత్యాల జిల్లా :12 జనవరి**

జగిత్యాల జిల్లా యువజన క్రీడ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక వివేకా నంద స్టేడియంలో ఆదివారం జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ లత హాజరయ్యారు.ఈ సందర్భంగా మొదట జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..జాతీయ యువజన దినోత్సవంలో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని,స్వామి వివేకానంద సమాజం పైన అత్యంత ప్రభావం కలిగిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడని,భారత దేశాన్ని ప్రేమించి,భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన గొప్ప వ్యక్తి అని,వారు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని,ప్రపంచానికి ఒక గురువు స్థానంలో భారత దేశాన్ని ఉంచేలా యువత సన్మార్గంలో నడవాలని,స్వామి వివేకానంద చూపిన బాటలో దేశ యువత ముందుకెళ్లాలనితెలిపారు.జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన అభ్యర్థులకు ప్రశంస పాత్రలను అందజేసారు.




# పీజేఆర్ కార్మికుల పక్షాన పోరాడిన గొప్ప నాయకుడు నీలం మధు ముదిరాజ్..

### ఆయన కార్మికుల కోసం తీసుకొచ్చిన సంస్కరణలు ఎప్పటికీ మరువలేనివి..

### కార్మిక నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు విశేష కృషి..

### ఘనంగా స్వర్గీయ పీ జనార్థన్ రెడ్డి గారి జయంతి..బి

### ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నీలం..

**తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 12.**

కార్మిక సంఘ నాయకుడిగా కార్మికుల పక్షాన నిరంతరం పోరాడిన వ్యక్తి పీజేఆర్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండీడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పీజేఆర్ జయంతి సందర్భంగా చిట్కుల్ లోని జీటీఎన్ టెక్స్టైల్స్ ఆవరణలోనీ ఆయన విగ్రహానికి పరిశ్రమ కార్మికులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యునిగా సీఎల్పీ నాయకుడిగా పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని అంతే కాకుండా కార్మికుల తరపున పోరాడే వ్యక్తిగా కార్మికుల గుండెల్లో నిలిచిపోయారన్నారు, ప్రతి ఒక్కరికీ అండగా ఉంటూ ప్రజాప్రతినిధిగా ఎన్నో సేవలు అందించారని ఆయన గుర్తుచేశారు. అలాంటి మహనీయుడిని మార్గదర్శకంగా తీసుకుని ముందుకు సాగాలని, ఎంతోమంది వస్తుంటారు కానీ గుర్తుండేవారు కొంతమందే అని అలాంటి వ్యక్తుల్లో పీజేఆర్ ఒకరిని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో జీటీఎన్ పరిశ్రమ కార్మిక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, పీజేఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..





## పేద ప్రజలకు దివంగత నేత పిజెఆర్ చేసిన సేవలు చిరస్మరణీయం...

### జగదీశ్వర్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

బడుగు బలహీన వర్గాల ప్రజలకు దివంగత సీనియర్ నేత పి. జనార్దన్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమ నీ కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం పిజెర్ జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ ఆస్ బెస్ట్ కాలనీ అనుసంధానంలో ఉన్న పార్కులో పిజిఆర్ విగ్రహం వద్ద పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పిజేఆర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పిజెఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం ఏర్పాటు చేసిన కేకును కట్ చేయడంతో పాటుగా పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీజేఆర్ చేసిన సేవలను కొనియాడుతూ ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల మహేష్ గౌడ్, హనుమాన్ నగర్ ప్రెసెంట్ ఏం విట్టల్, శివ, ఆర్ భగవంతు రెడ్డి, గుజ్జల. శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ పటేల్, మారెళ్ళ శ్రీనివాస్, ఆడెపు ప్రభాకర్, పేర్ని ధర్మారావు, కేవీ రాజు, వనం ఆంజనేయులు, ముత్యం వెంకటరెడ్డి, వి యాదవ రెడ్డి, యాదగిరి, పండు గౌడ్, కిరణ్, లక్ష్మక్క, సులోచన, మనమ్మ, లావణ్య వెంకటలక్ష్మి, సంధ్యారాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## రాయచూరు మండలం మాస్ దొడ్డి గ్రామంలో ఘనంగా కనకదాస్ విగ్ర ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా........

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

రాయచూరు రూరల్ ఎమ్మెల్యే బసన్ గౌడ్ గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య యూత్ కాంగ్రెస్ గద్వాల్ జిల్లా అధ్యక్షులు ఆర్ తిరుమలేష్ యూత్ కాంగ్రెస్ గద్వాల్ జిల్లా జనరల్ సెక్రటరీ కె యం ఆర్. యేసుగద్వాల్ మండల్ ప్రెసిడెంట్ అధ్యక్షులు కోళ్ల నర్సింహులు, ఇటిక్యాల మండల్ ప్రెసిడెంట్ సంకటి రాజేష్ కుమార్, మల్దకల్ మండల్ వైస్ ప్రెసిడెంట్స్ వినోద్ కుమార్, జగదీశ్, గట్టు మండలం వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, కేటీ దొడ్డి వైస్ ప్రెసిడెంట్ భీమేష్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పెద్దోడి రామకృష్ణ, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది



## జగిత్యాలలోని దుకాణలలో వరస చోరీలు.

**కొడిమ్యాల:జనవరి12(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండలం లోని పూడూరు గ్రామంలో నంది వెంకటేష్ యొక్క కిరాణం దుకాణం యొక్క షట్టర్ ను లేపి కౌంటర్ లో ఉన్న 3000/-నగదును దొంగలిచారు.ఇట్టి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ఎస్సై సందీప్ విచారణ చేపట్టారు.ప్రజలు అందరు ఈ పండుగ సమయంలో ఇంటికి తాళం వేసి ఊర్లకి వెళ్లినచో మీ వెంట విలువైన వస్తువులు తీసుకోని వెళ్ళాలి అని సూచించారు.అంతర్రాష్ట్ర షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠా ఈ దొంగతనాలకు పాల్పడగా,అదే ముఠా కరీంనగర్ కమిషనరేట్ లోని గంగాధర మండలంలో కూడా దొంగతనాలు చేసింది.జగిత్యాల పట్టణంలో నాలుగు షెటర్లలో లిఫ్ట్ చేసి దొంగతనం చేసి షాప్ కౌంటర్లలో ఉన్న 23,300 రూపాయల నగదు ఎత్తుకెళ్లారు.ఈ దొంగల ముఠాను పట్టుకోవడానికి జగిత్యాల పోలీసులు నాలుగు బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.త్వరలోనే నిందితులను పట్టుకోవడం జరుగుతుంది. పోలీసులు సకాలంలో స్పందించకుంటే ఈ ముఠా ఇంకా కొన్ని షాపులో దొంగతనాలకు పాల్పడేది.ఈ సంఘటనకు ముందు నిజామాబాద్ కమిషనరేట్ లోని నిజాంబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లోనూ,డిచిపెల్లి పోలీస్ స్టేషన్లోనూ కూడా ఈ ముఠా దొంగతనాలు చేసింది. సైబరాబాద్ కమిషనరేట్ లోని మియాపూర్ పోలీస్ స్టేషన్లోనూ,ఆర్సీపురం పోలీస్ స్టేషన్లోను ఇదే గ్యాంగ్ దొంగతనాలకు పాల్పడిందని తెలిపిన సీఐ వేణుగోపాల్.






## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో

# సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (%ఝ% )నుండి (%ట% ) మరియు 22 (2) (%ఝ) ఛ ( ఎ), ఛ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %చీశీ ×శ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 13-01-2025 ఉదయం 6:00 నుండి 28-01-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ: 13-01-2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 28-01-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 %ుఎ (ూ), 45ుఎ (ూ), 65ుఎ (ూ%), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ %ఛ% కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై



నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 %దీచీూ%, సెక్షన్ 70(%ూ), 70(దీ) 70 జ%, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు - ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు పై ముందస్తు సమన్వయ సమావేశం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాధిత్య భవనం లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లాల అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు - ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు పై ముందస్తు సమన్వయ సమావేశం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు పాల్గొన్నారు. ఈ రోజు జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర %=ఛదీ% సినిమాటోగ్రఫీ శాఖమంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ రైతు భరోసా కోసం కొండలకు గుట్టలు వాగులు,వెంచర్లకు కాకుండా నిజమైన లబ్దిదారులను పారదర్శకంగా అధికారులు ఎంపిక చేయడం వల్ల ప్రభుత్వనికి,అధికారులకు మంచి పేరు వస్తుందన్నారు..కొత్త గా రేషన్ కార్డులు ఇచ్చే దాంట్లో కూడా పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు.గత చాలా రోజులు నుండి చాలా మంది డబుల్ బెడ్రమ్ ఇళ్ల కోసం వేచిచూస్తాన్నారని,ఈ ప్రజాప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాళని కోరారు.అదేవిధంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు ఇస్తే ముఖ్యమంత్రి, మంత్రుల సహకారం తో ఆలేరు నియోజకవర్గంలో 5వేల ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని కోరారు.






## పార్వతి నగర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షతలో

# ఘనంగా ముగ్గుల పోటీలు.

**ముఖ్యఅతిథిగా జంగిలి ఐలేందర్ యాదవ్,పసుపులేటి శివానందం..**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 12**

కరీంనగర్ పట్టణ కేంద్రంలో 9వ, 31వ డివిజన్ పరిధిలో గల పార్వతీ నగర్లో సంక్రాంతి పండగను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం లాగానే పార్వతీ నగర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షతన ఆదివారం ఘనంగా ముగ్గుల పోటీ నిర్వహించారు.,.పోటీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగురంగులతో వేసిన రంగవల్లికలు ఎంతగానో ఆకట్టుకున్నాయి...అనంతరం ముగ్గుల పోటీలో విజేతలకు తొమ్మిదవ డివిజన్ కార్పొరేటర్ జంగిలి ఐలేందర్ యాదవ్,కరీంనగర్ బిజెపి జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ పసుపులేటి శివానందం,ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు..ఈ కార్యక్రమంలో పార్వతి నగర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు తంగేళ్ల విష్ణు వర్ధన్,కమిటీ మెంబర్స్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.









## హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తూ రూ. 6 కోట్ల విలువైన బంగారు ఆభరణాలతో కారు డ్రైవర్ పరార్!

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

చిల్లకల్లు సమీపంలో టీ తాగేందుకు ఆగగా కారుతో డ్రైవర్ పరార్ నందిగామ అడ్డరోడ్డులో కారును వదిలేసి వెళ్లిన నిందితుడు విజయవాడ బయలుదేరడానికి ముందే హైదరాబాద్‌లో ఇల్లు ఖాళీ పక్కా ప్రణాళికతోనే చోరీ చేసినట్టు పోలీసుల గుర్తింపు విజయవాడలో డెలివరీ చేయాల్సిన 6 కోట్ల రూపాయల విలువైన 7 కేజీల బంగారు నగలతో ఓ కారు డ్రైవర్ పరారయ్యాడు. సంచలనం సృష్టించిన ఈ కేసుకు సంబంధించిన వివరాలను పోలీసులు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన శ్యాంబాబా జువెల్లర్స్ యజమాని 7 కేజీల బంగారు ఆభరణాలను విజయవాడలోని ఓ దుకాణానికి డెలివరీ చేయాల్సి ఉంది. హైదరాబాద్‌లో ఉంటున్న మధ్యప్రదేశ్‌కు చెందిన జితేంద్ర కారులో తన ఇద్దరు సొంత మనుషులతో వాటిని డెలివరీ కోసం పంపించారు. జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు సమీపంలో టీ తాగేందుకు కారు ఆపారు. ఈ క్రమంలో మిగతా ఇద్దరికీ తెలియకుండా డ్రైవర్ జితేంద్ర కారుతో పరారయ్యాడు. అనంతరం నందిగామ మండలం అడ్డరోడ్డులోని ఓ గోడౌన్ వద్ద కారు వదిలేసి అందులోని ఆభరణాలతో పారిపోయాడు. బాధితుల ఫిర్యాదు మేరకు నందిగామ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, విషయం తెలిసిన నగల వ్యాపారి హైదరాబాద్‌లోని నిందితుడి ఇంటికి వెళ్లగా అతడు ఇల్లు ఖాళీ చేసినట్టు తెలిసింది. దీంతో పక్కా ప్రణాళికతోనే ఈ చోరీకి పాల్పడినట్టు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## టాబ్లెట్స్ పైన ప్రకృతి అందాలను గీసిన అమ్మాయి: సాయిస్మరణ

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 12**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం టాబ్లెట్స్ పైన ప్రకృతిఅందాలను వేస్తూ అందరి అభిమానలను పొందుతున్న ఈ బాలిక ప్రస్తుతం పిట్లం మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయంలో ఎనమిదవ తరగతి చదవుతుంది పిట్లం మండల తిమ్మానగర్ గ్రామానికి చెందిన నల్లాల వినయకుమార్ సవితదేవి దంపతుల ఏకైక కూతురు అయిన నల్లాల సాయిస్మరణ అటు చదువులో ఇటు ఖాళీ సమయంలో మందు గోలిల పైన ఇలా అందమైన ప్రకృతి బొమ్మలను వేస్తూ తన ప్రతిభను నిరూపించుకుంటుంది దీనికి కారణం తను చదువుకుంటున్నా పిట్లం మహాత్మా జ్యోతి బాపూలే టీచర్స్ యాజమాన్యం సహాయం మరచిపోలేనిదని బాలిక సాయి స్మరణ తెలిపింది.





# కొడిమ్యాలలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు.

**కొడిమ్యాల(తెలుగు వెలుగు).**



కొడిమ్యాల మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాన్ని స్థానిక వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహం వద్ద ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.ముందుగా వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు కంచర్ల గంగాచారి కొబ్బరికాయ కొట్టి స్వామి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వివేకానంద సేవా సమితి సభ్యులు, యువకులు స్వామి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గంగాచారి మాట్లాడుతూ ఎందరో మహనీయులు జన్మించిన ఈ గడ్డపై ఒక మహనీయుని జననము ఈ దేశానికి వెలుగునిచ్చిందని, ఆ వెలుగు ప్రపంచానికి దారి చూపించిందని తెలుపుతూ, భువనేశ్వరి దేవి విశ్వనాథ దత్త అనే పుణ్య దంపతులకు 1863 జనవరి 12 ఆరోజు మకర సంక్రాంతి పర్వదినంబున జన్మించిన ఆమహనీయుడే స్వామి వివేకానందుడని తెలిపాడు.హిందూ ధర్మ సిద్ధాంతాన్ని,భారతీయ సంస్కృతి పరంపర వైభవాన్ని ప్రపంచానికి అందించి ఒక దారి చూపించిన మహనీయుడు వివేకానందుడు అని కొనియాడారు.ఈయన జయంతి పురస్కరించుకొని వివేకానందుడు కన్న కలలు సహకారం చేసే దిశలో అడుగులు వేస్తూ హిందూ ధర్మాన్ని రక్షిస్తూ, భారతీయ సంస్కృతి పరంపర వైభవాన్ని కాపాడాలని యువకులను కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు కంచర్ల గంగాచారి, సభ్యులు బూస గంగాధర్,నాంపల్లి రామచంద్రం, మంచాల శ్రీనివాస్,బొమ్మ సురేష్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు ఏనుగు ఆదిరెడ్డి,మల్యాల మండల అధ్యక్షుడు ముమ్మాడి హరికృష్ణ, విశ్వహిందూ పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం శ్రీనివాస్, అంకం జనార్ధన్,ఎర్రోజు శ్రీధర్, శ్రీనివాస్,భాజపా మండల అధ్యక్షుడు బండ నరసింహారెడ్డి, నాయకులు రేకులపల్లి రవీందర్ రెడ్డి,వడ్లకొండ బుచ్చి రాములు, గుంటుక అంజి,కాయిత అంజన్న, భోగ రాకేష్,బైరి కార్తీక్, తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# దారుణ హత్య :-

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి పట్టణం లొ ని దారుణ హత్య పూర్తి సమాచారం సంగారెడ్డి పట్టణ పోలీసు వారి చే తెలియాల్సి వుంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్న పట్టణ పోలీస్ లు



# గల్లంతైన ఐదుగురు యువకుల మృతదేహాలు లభ్యం...!!

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**



హైదరాబాద్ నగరంలోని ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం ఉదయం కొండ పోచమ్మ సాగర్ పర్యటనకు వెళ్లారు. అందులో కొందరూ రిజర్వాయర్ వద్దకు వెళ్లి ఈత కొడుతూ సెల్ఫీలు తీసుకునే ప్రభుత్వం చేశారు.అయితే ఈ క్రమంలో ఆ యువకులు డ్యామ్ లోకి పడిపోయారు. అక్కడ ఉన్న స్థానికులు వారికి రక్షించేందుకు శక్తి వంచన లేకుండా ప్రయత్నించినప్పటికీ.. ఐదుగురు యువకులు నీటిలో గల్లంతయ్యారు.మిగిలిన ఇద్దరినీ సురక్షితంగాబయటికితీసుకురాగలిగారు. తాజాగా గల్లంతైన ఐదుగురు యువకుల మృతదేహాలను అధికారులు వెలికి తీశారు. దాదాపు 6 గంటల పాటు గాలింపు చర్యలు కొనసాగాయి. తొలుత దినేష్ మృతదేహం వెలికి తీయగా.. ఆ తరువాత ఒక్కొక్కరి మృతదేహాలను వెలికి తీశారు. చివరిగా లోహిత్ మృతదేహం వెలికి తీసేందుకు చాలా సమయం పట్టింది. మరణించిన వారు దినేష్, ధనుష్, జతిన్, లోహిత్, సాహిల్ గా గుర్తించారు. ఈ ప్రమాదం నుంచి మృగాంక్, ఇబ్రహీం బయటపడ్డారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాలను పోస్ట్ మార్టం నిర్వహించారు.





# శుభకార్యాలకు హాజరైన

## ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ముదిగొండ: ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం ముదిగొండ మండలం బాణాపురంలో ఓ శుభకార్యానికి హాజరయ్యారు. స్థానిక పార్టీ నాయకులు ఆవుల అప్పిరెడ్డి ముని మనవడి అన్నప్రాశన వేడుకకు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, సుడిగాలి కిషన్ రావ్ తో కలిసి హాజరై దీవించారు. ఇదే గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు అలవాల రామకృష్ణ, అనూష దంపతుల కుమారుల పంచ కట్టు వేడుకకు హాజరై.. పిల్లలను దీవించారు. తనికెళ్ళలో..: కొణిజర్ల మండలం తనికెళ్లలో దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్. గాలిబ్ పాషా నూతన గృహప్రవేశ వేడుకకు హాజరయ్యారు. గాలిబ్ పాషా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనంత రెడ్డి, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గ దర్శకుడు, స్వామి వివేకానంద

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 12**

యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గ దర్శకుడు, భారత దేశ ఖ్యాతిని, సంస్కృతి సాంప్రదాయాల విలువలను ప్రపంచంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఆదర్శవంతుడు స్వామి వివేకానంద గారి జయంతి సందర్భంగా నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం పల్లవి మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేయడం జరిగింది 45 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహెద్ చిస్తీ,ప్రధాన కార్యదర్శి మునీర్, బ్లడ్ డోనర్స్ సభ్యులు ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత ఓం ప్రకాష్, సంతోష్ రావు, బంగార్రాజు, సీనియర్ పాత్రికేయులు పుండరికం, వైద్య సిబ్బంది, డాక్టర్ అరుణశ్రీ, విజయ్, సత్యనారాయణ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన దాతలకు జ్యూస్, మరియు పండ్లను అందించిన స్వర్ణ జ్యూలర్స్ నాగిరెడ్డి గారికీ నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ కీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు






# కమ్మెట గ్రామంలో కురుమ సంఘం అధ్యక్షుడు ఆర్ వెంకటేష్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమం

**తెలుగు వెలుగు జనవరి 12**

ఆదివారం కమ్మెట గ్రామంలో మల్లన్న ఆలయంలో అభిషేకాలు చేయడం జరిగింది చేసిన దంపతులు రావులపల్లి రాములు యాదమ్మ మరియు రావులపల్లి కుమార్ లలిత దంపతులచే అన్నదాన కార్యక్రమం మరియు మల్లన్నకు పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆర్ వెంకటేష్ మరియు పెద్ద గొల్ల బిక్షపతి ఆధ్వర్యంలో మరియు కురుమ సంఘం పెద్దలు నాయకులు యువకులు ప్రజలు పాల్గొన్నారు



# 162వ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శంకర్‌పల్లి మండలం యువతీ యువకులకు శుభాకాంక్షలు.

**తెలుగు వెలుగు జనవరి 12**

స్వామి వివేకానంద పుణ్యభూమి భరతభూమి ప్రపంచ దేశాల కంటే పవిత్రమైన భూమిగా విరాజిల్లుతుందని. ఈ దేశ భవిష్యత్తు యువకులపై ఆధారపడి ఉందని దేశభక్తి కలిగిన 100 మంది యువకులను తనకు అప్పజెప్పితే దేశ భవిష్యత్తునే మార్చి చూపిస్తామని యువకులే. ఈ దేశానికి మూల స్తంభాలని దేశ భవిష్యత్తు యువతి యువకులపై ఆధారపడి ఉందని, చికాగో ప్రసంగంలో ప్రసంగిస్తూ ఆ దేశ ప్రజలను సోదరీ సోదరీమణులతో సంబోధిస్తూ మాట్లాడడంతో ఒకసారిగా సభా ప్రాగణం కరతాళ్వాలదనులతో మరు మ్రోగింది స్వామి వివేకానందను దేశ ప్రజలు యువకులు ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సోదరీ సోదరీమణులు అనగానే స్వామి వివేకానంద గారికి మహిళలపై ఉన్నటువంటి ప్రేమాభిమానాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని, ఈ దేశ ప్రధాని గౌరవ శ్రీ ప్రధాని నరేంద్ర మోడీ వివేకానంద గారి స్ఫూర్తితో యువకులకు అవకాశం ఇస్తూ రాజకీయంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా ముందుకు సాగుతున్నారని వివేకానందుని యొక్క మార్గమును ఎంచుకొని యువత ముందుకు సాగాలని. ఈ దేశానికి సంకల్పం ఉక్కు నరాలు కలిగిన యువకులే ఈ దేశానికి దిక్సూచి.



# పట్లోళ్ల శివ నాగప్ప మెమోరియల్ ఫౌండేషన్ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**

ఈరోజు ఆదివారం నాడు కోనాపూర్ గ్రామంలో పట్లోళ్ల శివ నాగప్ప మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ వాలీబాల్ టోర్నీకి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారు, డి సి సి ఈ బి ఉపాధ్యక్షులు పట్నం మాణిక్యం ప్రారంభించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ శివ నాగప్ప ఫౌండేషన్ చైర్మన్ చంద్రశేఖర్ అధ్యక్షులు నందీశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నీ నిర్వహించడం చాలా సంతోషం యువకులకు శారీరకంగాను, మానసికంగానూ, ఉల్లాసం కలుగుతుందని క్రీడల ద్వారా వ్యక్తిత్వ వికాసం ఏర్పడుతుందని తెలిపారు. డి సి సి ఈ బి ఉపాధ్యక్షులు పట్నం మాణిక్యం మాట్లాడుతూ వివేకానందుని జయంతి రోజు క్రీడలు నిర్వహించడం యువకులకు ఉత్సాహాన్ని ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు సుధీర్ రెడ్డి, చిల్ల మల్లన్న, ఫౌండేషన్ చైర్మన్ చంద్రశేఖర్, వీరేశం,సలావుద్దీన్, వాలీబాల్ టోర్నీని ఆడించిన పి టీ లు రమేష్, సంతోష్ రెడ్డి, రామకృష్ణ, రమేష్ లు ఉన్నారు.రాష్ట్రస్థాయి టోర్నీని నిర్వహించిన నిర్వాహకులు మల్లన్న, ఎస్.కె హుస్సేన్, నవీన్, మోసిన్ లు ఉన్నారు. ఈ టోర్నీలో మొదటి బహుమతి 30,000 రెండవ బహుమతి 20,000 నగదు ఇవ్వడం జరుగుతుంది








# స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగితే యువతరానిదే బంగారు భావితరం

## నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 12 తెలుగు వెలుగు :**

స్వామి వివేకానంద 126వ జయంతి సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి వారిని స్మరించుకున్నారు, యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో వారి ఆశయాలను ముందుకు కొనసాగిస్తే భారత్ బంగారు బావితరం యువతరానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీకాంత్ రెడ్డి, యువ నాయకులు జనార్ధన్, శ్రీనివాస్, మొల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో రాణించాలి

**తెలుగు-వెలుగు పెబ్బేర్**

పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామంలో ఆదివారం నాడు ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమేంట్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు న్యాయవాది కావలిగోవింద్, వాడ శ్రీనివాస్ యాదవ్ రామకృష్ణ యాదవ్ తో కలిసి వాల్మీకి మహర్షి,విగ్నేశ్వరా, క్రికెట్ టీం లను బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు.అనంతరం కావలి గోవింద్ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడారంగంలో మంచి నైపుణ్యతను పొంది క్రీడారంగంలో కూడా రాణించాలని గ్రామీణ ప్రాంతం క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు చూపి భవిష్యత్తులో ఇలాంటి రంగాలలో అత్యంత స్థాయికి ఎదిగి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కుర్వచందు,కుర్వకిషోర్, కుమ్మరిశంకర్,జాలివాలశివ, వాడ శ్రీను,గువ్వల రాముడు, మన్యం,క్రికెట్ ఆర్గనైజర్స్ బన్నీ,సతీష్,అభినయ్, తరుణ్,తదితరులు పాల్గొన్నారు.



# నేటి యువత స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శంగా నిలవాలి..

## పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

నేటి యువత స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శంగా నిలవాలనీ పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనం పల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మన భారతదేశంలో పాటు ప్రపంచ దేశాలు స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, చంద్రకాంత్, హిమగిరి రావు, హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సూర్యప్రకాష్ రావు, కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, కిషోర్, ప్రసాద్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.




# గద్దర్ విగ్రహ ఏర్పాటు సన్నాహక సభ

**తెలుగు వెలుగు జగిత్యాల 12 జనవరి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో గద్దర్ గలం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహ ఏర్పాటు కోసం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో గద్దర్ గలం ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గజ్జెల స్వామి మాట్లాడుతూ గద్దర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ప్రతి ఒక్కరూ వేలాది సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంతేకాకుండా ప్రజల్లో గద్దర్ అన్న మాట పాట బాట మరువలేనిది చిరస్థాయిలో ఎంతోమందికి ఆదర్శవంతమైనది అని కొనియాడుతూ ఉమ్మడి జిల్లా విగ్రహ ఏర్పాటు తర్వాత జగిత్యాల జిల్లాలో కూడా ఏర్పాటు చేసే దిశగా దిశ నిర్దేశం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దర్ గళం ఫౌండేషన్ జగిత్యాల జిల్లా కన్వీనర్ గా ఈదుల లక్ష్మణ్ కుమార్ ను మరియు కో కన్వీనర్ గా వనతడుపుల అంజయ్యను నియమించడం జరిగింది. దానితో పాటు త్వరలో అన్ని మండలాల కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, ఉద్యమ కారులు, భూక్య గంగాధర్ నాయక్ ఎస్వీ మల్లిక్ తేజ జవ్వాజి శంకర్ పంచరి ప్రవీణ్ మారంపల్లి లక్ష్మణ్ నక్క విజయ్ బాలె శంకర్ కొండ్ర జగన్ మల్యాల సతీష్ కుమార్ నలువాల రాము డప్పు స్వామి మహిళా కన్వీనర్ వనిత మానస గంగాధర నరేష్ రవీందర్ క్రాంతి నారాయణ కవులు కళాకారులు ఉద్యమకారులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న క్షేత్రంలో భక్తుల సందడి

**చేర్యాల, జనవరి 12 :తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్త జనులతోకిటకిటలాడింది. శనివారం సాయంత్రం కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ప్రైవేటు, ఆలయ నిర్వహణలో ఉన్న దాతల గదులను అద్దెకు తీసుకుని రాత్రికి బస చేశారు. అనంతరం ఆదివారం వేకువ జామునే నిద్రలేచి కోనేటిలో పవిత్రంగా స్నానాలు ఆచరించారు. స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశ ఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీర్చుకోవడంతో పాటు కోరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు.మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు తయారు చేసి కొండ పైన ఉన్న ఎల్లమ్మ తల్లికి బొనాలు సమర్పించారు. మరి కొందరు రాతి గీరల వద్ద ప్రదక్షణలు, కొడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి తమ కోరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రామాంజనేయులు, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలకు భోగి పండ్లు ఎందుకు పోస్తారు?

## పురాణాలు ఏం చెబుతున్నాయి?

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలుగు రాష్ట్రాల ప్రజలు జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరుపుకునే ఈ సంబురాల్లో భాగంగా మొదటి రోజు భోగి పండుగ నిర్వహిస్తారు. ఇది ముఖ్యంగా వ్యవసాయం ఆధారంగా జీవనం సాగించే రైతుల పండుగ. ప్రతి లోగిలి ధాన్యరాశులతో కళకళలాడుతూ దర్శనమిస్తుంది. గతంలో అనుభవించిన కష్టాలకు ముగింపు పలుకుతూ 'భోగి'తో భోగ భాగ్యాలను తమ జీవితంలోకి ఆహ్వానిస్తారు. గోదాదేవి రంగనాథుణ్ని చేపట్టిన రోజు కూడా ఇదే. భోగి నాడు చిన్నపిల్లలకు భోగి పండ్లు పోసే సంప్రదాయం ఉన్నది. ఈ సంప్రదాయం వెనుక ఆరోగ్యకరమైన కారణం కూడా ఉంది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం..రేగు పండ్లను తల మీద పోయడం వల్ల పిల్లల మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోయి నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని భావిస్తారు. తల పైభాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. భోగి పండ్లను పోసి దాన్ని ప్రేరేపితం చేస్తే, పిల్లల్లో జ్ఞానం పెరుగుతుందని ఒక నమ్మకం. రేగుపండ్లు, చెరకుగడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలను భోగి పండ్లుగా వాడతారు. రేగు పండ్లకు బదరీఫలాలని పేరు. శివుణ్ని ప్రసన్నం చేసుకోవడానికి నర, నారాయణులు బదరికావనంలో తపస్సు చేస్తుండగా, వారి తలల మీద దేవతలు బదరీ ఫలాలను కురిపించారట. ఆనాటి సంఘటనకు ప్రతీకగా పిల్లలను నారాయణుడిగా భావించి భోగి పండ్లను పోసే సంప్రదాయం ఏర్పడిందని చెబుతారు. ఎరుపు రంగులో ఉండే రేగు పండ్లను సూర్యుడికి ప్రతీకగా భావిస్తారు. అలా ఆదిత్యుడి ఆశీస్సులు పిల్లలకు లభిస్తాయని భోగిపండ్లు పోస్తారు.



# పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నేతల దౌర్జన్యం..

## కరీంనగర్ కలెక్టరేట్‌లో రసాభాసగా ముగిసిన సమీక్షా సమావేశం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. రైతుల పక్షాన ప్రశ్నించినందుకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నేతలు దౌర్జన్యానికి దిగారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆయన్ను పోలీసులు బలవంతంగా బయటకు లాక్కెళ్లారు.ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాల గురించి చర్చ జరిగింది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా.. ఆయన్ను కౌశిక్ రెడ్డి నిలదీశారు. ఏ పార్టీ తరఫున మాట్లాడుతున్నావంటూ ప్రశ్నించారు. దళితులు, రైతుల పక్షాన కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. దీంతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలో పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం నెలకొంది. అది కాస్త తోపులాటకు దారితీయడంతో కౌశిక్ రెడ్డిని పోలీసులు బలవంతంగా బయటకు తీసుకెళ్లారు.కాగా, బయటకు వచ్చిన అనంతరం పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేని అంటూ చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ తరఫున మాట్లాడితే మేం చూస్తూ కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఏ పార్టీ అని అడిగితే దాడి చేసినట్టా అని నిలదీశారు. వందల మంది పోలీసులతో నన్ను లాక్కొచ్చారని చెప్పారు. కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టంచేశారు.



# కార్పొరేటర్ పాఠశాలలో తెలుగును పాఠ్యాంశంగా బోధించాలి : సబితారెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కార్పొరేటర్ పాఠశాలలో తెలుగును పాఠ్యాంశంగా బోధన ఉండాలని మాజీ విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందిహిల్స్‌లో ఉన్న శాంటినోస్ గ్లోబల్ స్కూల్ 8వ వార్సికోత్సవ వేడుకలకు ఆమె హాజరయ్యారు. విద్యార్థులకు ఆమె చేతుల మీదగా బహుతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విద్యకు ఎంతో ప్రధాన్యత ఇచ్చే వారని ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించడానికి కోట్ల నిధులు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అర్కల భూపాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు దీప్‌లాల్ చౌహన్, అర్కల కామేష్ రెడ్డి, సిల్వేరు సాంబ శివ, మహిళా అధ్యక్షురాలు జలాల్పూర్ సునిత బాల్ రాజ్, ప్రభాకర్ రెడ్డి, నర్సిరెడ్డి, పాఠశాల యజమాన్యం, అధ్యాపాకులు తదితరులు ఉన్నారు.



# స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి..

## మాజీ మంత్రి హరీశ్‌రావు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని యువతకు మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.హిందూ మత ఔన్నత్యాన్ని, భారత దేశ సాంస్కృతిక, చారిత్రక వారసత్వం, వైభవాన్ని ప్రపంచ సర్వమత మహాసభలో స్వామి వివేకానంద చాటి చెప్పారని హరీశ్‌రావు అన్నారు. తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారని తెలిపారు. దేశ యువతలో ఆత్మ విశ్వాసాన్ని నింపడంతో పాటు వారికి కర్తవ్యాన్ని బోధించారని చెప్పారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలన్నారు. అంతకుముందు ఉమ్మడి నల్గొండ జిల్లా సహా హైదరాబాద్‌లో లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడిక్కడ అరెస్టులు చేయడాన్ని, గృహ నిర్బంధం చేయడాన్ని హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడులను నిరసిస్తూ జిల్లా కేంద్రంలో చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు అక్రమ అరెస్టులకు తెర లేపడం దుర్మార్గమని మండిపడ్డారు. పోలీసు బలం ఉపయోగించి, ప్రతిపక్షాలను అణిచివేయాలని చూడటం అప్రజాస్వామికమని అన్నారు. అక్రమ అరెస్టులు చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## సంక్రాంతి పండుగ గురించి ఈ విషయాలు

# మీలో ఎంతమందికి తెలుసు!

తెలుగు వెలుగు ప్రతినిధి

సంబురాల సంక్రాంతి రానే వచ్చింది. సిరులెన్నో తెచ్చింది. ఈ పండుగ ఎన్నో సంప్రదాయాలు, రంగులతో ముడిపడి ఉంటుంది. ముఖ్యంగా పల్లెటూర్లలో డూడూ బసవన్నలు, హరిదాసులు, పగటి వేషగాళ్లు, ఎడ్లపందేలు, కుర్వ డోళ్ల సందడి మరింత ఆకర్షిణీయంగా నిలుస్తాయి. పంట చేతికొచ్చిన తర్వాత రైతులు సంతోషంగా జరుపుకొనే పెద్ద పండుగ. ఏడాది కాలంలో ఆరు నెలలు ఉత్తరాయణం అని, ఆరు నెలలు దక్షిణాయణమని అందరికీ తెలిసిందే. ఇంతటి ప్రాముఖ్యత గల సంక్రాంతి పండుగ విశేషాలను తెలుసుకుందామా..సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి.. పుడమి తల్లి పసిడి పంటలు అందించగా.. ప్రకృతి సింగారించుకుని పర్వదినానికి స్వాగతం పలుకగా%ొ% పట్టు పరికిణీలతో ఆడపడుచులు సందడి చేయగా.. ఇలా మూడ్రోజుల ముచ్చటైన పండుగ.. ముత్యాల ముగ్గులతో లోగిళ్లు నిండగా.. భోగ భాగ్యాలతో భోగి చేసుకోగా.. సంక్రాంతి సకల సంపదలు తేగా.. కనుమ కలిసి మెలిసి ఉండాలని దీవించే పొంగల్.. అష్టైశ్వర్యాలు సిద్ధించాలని.. ఆయురారోగ్యాలు సొంతమవ్వాలని.. మనసారా ఆకాంక్షిస్తూ.. కనువిందుగా నిర్వహించే పండుగ. తెలుగు లోగిళ్లలో నిండైన కాంతి.. గొబ్బెమ్మలు, నవధాన్యాలు, పతంగుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, బొమ్మల కొలువులు.. కోడిపందేలు.. ఇలా పల్లె వాకిట ఆనందాన్ని నింపే పర్వదినం సంక్రాంతి. సోమవారం నుంచి పండుగ షురూ కానున్నది. దీంతో ప్రతి ఇల్లు కూడా రంగుల హరివిల్లు కానున్నది.

**భోగి ముచ్చట్లు**

సంక్రాంతికి ముందు రోజు భోగి జరుపుకొంటారు. ఈ రోజు సూర్యుడు ధనుష్ రాశిలోంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. స్వర్గలోకపు వాకిళ్లు తెరుస్తారని నమ్మకం ఉన్నది. మన రాష్ట్రంలో భోగిగా, రాజస్థాన్‌లో మకర సంక్రాత్‌గా, పంజాబ్‌లో హరిగా, నేపాల్‌లో మాఘె సంక్రాంతిగా, థాయి లాండ్‌లో సోంగ్‌క్రమ్‌గా, మయన్మార్‌లో థింగ్‌యాన్‌గా, అస్సాంలో బోగలిబెహుగా, తమిళనాడులో పొంగల్‌గా, ఒడిశాలో కొత్త సంవత్సరం ప్రారంభంగా భోగిని నిర్వహిస్తారు. పాత వస్తువులన్నింటినీ అంటించి భోగి మంటగా అభివర్ణిస్తూ మంట చుట్టూ బొడ్డెమ్మలు ఆడడం ఆనవాయితీ. అలాగే మహిళలు సంక్రాంతి నోములు ఆచరిస్తారు. ఈ రోజు నువ్వులు, బెల్లం, గుమ్మడి కాయలు, కూరగాయలు దానం చేస్తారు. చిన్నపిల్లలకు భోగిపళ్లు పోసి ఆశీర్వదిస్తారు.

ఇలా చేస్తే విష్ణుమూర్తి స్వయంగా పిల్లలను దీవిస్తాడని ప్రతీతి.

**మకర సంక్రాంతి..**

నక్షత్రాలన్నింటినీ కలిపి 108 పాదాలుగా.. 108 పాదాలను 12 రాశు లుగా విభజించారు. ఈ నెలలో సూర్యుడు ధనురాశి నుంచి మకర రాశిలో ప్రవేశిస్తాడు.. అందుకే మకర సంక్రాంతి అంటారు. తెలంగాణ ప్రాంతంలో నువ్వులు, బెల్లం, కలిసి లడ్డూలు, నువ్వుల రొట్టెలు, చెకోడీలు, చకినాలు వంటి వంటలు తయారు చేస్తారు. అలాగే కూరగాయాలన్నింటినీ వాయనంగా సమర్పించుకుంటారు. మకర సంక్రమణం రోజు నువ్వుల నూనెలో మహాలక్ష్మి కొలువై ఉంటుందని ప్రతీతి. తలకు నూనె రాసుకుని శనగపిండితో స్నానం చేస్తే సకల భాగ్యాలు కలుగుతాయన్నది విశ్వాసం.

**కనుమ పండుగ**

మూడ్రోజుల పాటు జరుపుకొనే సంక్రాంతి పండుగలో కనుమకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. పండుగను పశువుల పండగగా జరుపుకోవడం ఆనవాయితీ. కనుమ అంటే పశువు అని అర్థం. ఏడాదిపాటు పొలం పనుల్లో తమకు చేదోడు వాదోడుగా ఉన్న పశువులను పూజించడం ఆనవాయితీ. పశువులు,



కొట్టాలను అలంకరిస్తారు. పొంగలిని నైవేద్యంగా సమర్పిస్తారు. అలాగే నేవైద్యాన్ని పొలంలో చల్లి పాడి పంటలు బాగా పండాలని వేడుకుంటారు.

**తండ్రీకొడుకుల అనుబంధానికి..**

సంక్రాంతి పండుగ తండ్రి, కొడుకుల అనుబంధానికి ప్రతీక అని ఎంతమందికి తెలుసు. ఆ తండ్రీకొడుకులు ఎవరు అనుకుంటున్నారా.? వారే సూర్యుడు, శని. మకర రాశి అధిపతి అయిన శనీశ్వరుడి ఇంటికి ప్రతి ఏడాది సంక్రాంతి రోజున మాత్రమే సూర్యుడు వెళ్తాడని, అందుకే సంక్రాంతికి సూర్య, శనిల అనుబంధానికి ప్రతీకగా చెప్పుకుంటారు. అంతేకాక భగీరథుడు తపస్సు చేసి గంగను భూమిపైకి రప్పించినది కూడా ఈరోజే అని పురాణాలు చెబుతున్నాయి.

**ముగ్గుల సంస్కృతి**

ముగ్గుల సంస్కృతి ఈ నాటిది కాదని, ఈ సంప్రదాయం వేలాది ఏళ్ల నాటి మొహంజొదారో, హరప్పా నాగరికతల నుంచి మొదలైందని చెబుతారు. అదే సంస్కృతిని నేడు దేశమంతటా, వివిధ రాష్ట్రాలలో జరుపుకొనే భోగి, సంక్రాంతి, కనుమల రోజు ఆడపడుచులు తమ ఇళ్ల ముందు రంగురంగుల రంగవల్లులను వేస్తారు. వీటి మధ్యలో గొబ్బెమ్మలు ఉంచుతారు. ముగ్గును లక్ష్మీదేవికి చిహ్నంగా భావిస్తారు. గొబ్బెమ్మలను పూజిస్తే శుభాలు కలుగుతాయన్నది నమ్మకం.

**డూడూ బసవన్నల సందళ్లు**

రావమ్మా మహాలక్ష్మీ.. రావమ్మా.. అంటూ హరిదాసుల సంకీర్తనలు, పిల్లాపాపలు సల్లంగుండాలని డూడూ బసవన్నలు దీవించే దృశ్యాలు నేడు పూర్తిగా కనుమరుగయ్యాయనే చెప్పాలి. అప్పుడప్పుడు అడపాదడపా కనిపించే దృశ్యాలను తిలకించడానికి పిల్లలు ఆరాటపడడం కనిపిస్తున్నది.

**ఊరూరా కైట్ ఫెస్ట్**

పంతగులను తయారు చేయడానికి జెండా, న్యూస్ పేపర్లు వాడేవారు. ప్రస్తుతం ప్లాస్టిక్‌ను వాడుతున్నారు. ముందుగా పేపర్‌ను చతురస్రాకారంలో తీసుకుని కత్తిరించాలి. రెండు వెదురు పుల్లలను తీసుకుని ఒక మూల నుంచి మరో మూలకు పుల్లను అతికించాలి. తర్వాత రెండో పుల్లను అర్ధచంద్రకారంలో ఒక మూల నుంచి మరో మూలకు అతికించాలి. దీంతో గాలిపటం తయారవుతుంది. అయితే ఎగరాలంటే సూత్రం ముఖ్యం. రెండు పుల్లలు కలిసే చోట ఒక ముడి మరో ముడిని కొద్ది దూరంలో కింది భాగంలో వేయాలి. సూత్రం ఆధారంగా గాలిపటానికి దారం కట్టి గాలిలో ఎగురవేయాలి.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

తెలుగు వెలుగు ప్రతినిధి

కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ొ%సికింద్రాబాద్-సీతాఫల్‌మండి ఏ క్యాబిన్ వద్ద ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చ్యురీకి తరలించారు. మృతుడి వయసు సూమారు 40-45 సంవత్సరాలు ఉంటాయని, ఒంటి పై ఎరుపు రంగు టీ షర్టు, నలుపు రంగు ఫ్యాంట్ ధరించి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి ఆత్మహత్యకు గల కారాణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.



## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడి బలి

రామాయంపేట, జనవరి 12 :తెలుగు వెలుగు ప్రతినిధి

ఆన్‌లైన్ బెట్టింగ్‌లో భారీగా డబ్బులు కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హైదరాబాద్‌లోని శామీర్‌పేట చౌరస్తా వద్ద ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లా రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన చాకలి ప్రశాంత్ (25) శామీర్‌పేట సర్కిల్‌లోని ఓ పెట్రోల్ బంకులో పనిచేసేవాడు. కొంతకాలంగా ఇంట్లోకి డబ్బులు పంపించకుండా పెట్రోల్ బంకులోనే ఉంటూ ఆన్‌లైన్ బెట్టింగులు ఆడుతున్నాడు.బెట్టింగ్‌లో సుమారు రూ.7.50 లక్షలు కోల్పోయాడు. పనిచేస్తున్న బంకులో మరో రూ.1.50 లక్షలు అప్పు చేశాడు. అన్ని కలిపి రూ.9లక్షల వరకు అప్పులు అయ్యాయి. అప్పులు తీర్చే మార్గం తెలియక ఆందోళనకు గురై శామీర్‌పేటలోనే రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి తండ్రి చాకలి లింగం, భార్య వినోద, ఏడాది కూతురు ఉన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.



## పుదుచ్చేరిలో హెల్మెట్ వాడకం తప్పనిసరి..

### లేదంటే రూ.1000 ఫైన్ చెల్లించాల్సిందే..!

తెలుగు వెలుగు ప్రతినిధి

పుదుచ్చేరి పోలీసులు ఆదివారం నుంచి ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ తప్పనిసరి ధరించాలన్న నిబంధనను అమలు చేయడం ప్రారంభించారు.ద్విచక్ర వాహనాలపై వెళుతున్న వారు రోడ్డు ప్రమాదాల బారీన పడకుండా ఉండాలంటే హెల్మెట్ ధరించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరి చేశాయి. తాజాగా పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతం ఆ జాబితాలో చేరింది. పుదుచ్చేరి పోలీసులు ఆదివారం నుంచి ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ తప్పనిసరి ధరించాలన్న నిబంధనను అమలు చేయడం ప్రారంభించారు. ఒకవేళ హెల్మెట్ ధరించకుంటే రూ.1000 పెనాల్టీ చెల్లించాలని పుదుచ్చేరి పోలీసులు నిబంధన విధించారు. దీంతో పుదుచ్చేరి అంతటా ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్లు ధరిస్తూ తిరగడం కనిపించింది. వారాంతపు పర్యాటకులు సైతం పెనాల్టీ చెల్లించలేక హెల్మెంట్ ధరిస్తున్నారు.సంక్రాంతి పండుగ నేపథ్యంలో హెల్మెంట్ వాడని వాహన చోదకులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం లేదని పుదుచ్చేరి సీనియర్ పోలీసు అధికారి ఒకరు చెప్పారు. వాహన చోదకుల ప్రాణ రక్షణ కోసమే హెల్మెట్ నిబంధన అమలు చేస్తున్నామన్నారు. శుక్రవారం పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కే కైలాస నాథన్ హెల్మెట్ అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెల్మెట్ ధరించడం వల్ల తలకు తీవ్ర ప్రమాదాల నుంచి రక్షణ లభిస్తుందని, ప్రాణాపాయం తప్పుతుందని తెలిపారు.



## రూపాయి పతనం ఎఫెక్ట్.. విమాన టికెట్ల ధరలు పైపైకి..

### తేల్చి చెప్పిన ఎయిర్ ఇండియా..!

తెలుగు వెలుగు ప్రతినిధి

ఫారెక్స్ మార్కెట్లో యూఎస్ డాలర్ మీద రూపాయి మారకం విలువ పతనం కావడంతో తమ కాస్ట్ స్ట్రక్చర్ మీద, కంపెనీ లాభాల మీద ఒత్తిడి పెంచుతున్నది. దీనివల్ల విదేశీ కరెన్సీలో ఎయిర్ ఇండియా విమాన టికెట్ల ధరలు పెరుగుతాయని కంపెనీ యాజమాన్యం తెలిపింది. ఇటీవలి కాలంలో ఈ నెల పదో తేదీన ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ రూ.86.04లకు పతనమైంది. రూపాయి బలహీనంతో అన్ని విమానయాన సంస్థల నిర్వహణా ఖర్చులు ఎక్కువవుతాయి.రూపాయి మారకం విలువ మరింత పతనం కావడంతో విమానయాన పరిశ్రమకు, ఎయిర్ ఇండియాకు సవాల్‌గా పరిణమిస్తుందని సంస్థ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ నిపున్ అగర్వాల్ చెప్పారు. అయితే, భారం తగ్గించుకునేందుకు ఇతర చర్యలు చేపడతామన్నారు. మరింతగా రూపాయి మారకం విలువ పతనమైతే కంపెనీ లాభాలపై ప్రభావం పడుతుందన్నారు.దేశీయంగా ఎయిర్‌ఇండియా గ్రూప్ ప్రతి రోజూ 1168 విమాన సర్వీసులు నడుపుతోంది. వాటిల్లో 313 అంతర్జాతీయ విమాన సర్వీసులు ఉన్నాయి. విదేశీ విమాన సర్వీసుల్లో 244 షార్ట్ హౌల్, మిగతా 69 లాంగ్ హాల్ కేంద్రాలని తెలిపారు. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ ఇటీవలే విలీనం అయ్యాయి. గతేడాది ఎయిర్ ఇండియాలో విస్తారా ఎయిర్ లైన్స్, ఏఐఎక్స్ కనెక్ట్ విలీనం అయ్యాయి.




## అధికారులతో పాటు ఎవరినీ వదిలిపెట్టం..

### పాడి కౌశిక్ రెడ్డి వార్నింగ్

తెలుగు వెలుగు ప్రతినిధి

నిధులు అడిగితే కాంగ్రెస్ నేతలు దౌర్జన్యం చేస్తున్నారని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి తెలిపారు. తన నియోజకవర్గంలో 50 శాతమే రుణమాఫీ జరిగిందని తెలిపారు. మిగతా 50 శాతం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశానని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో 18,500 కుటుంబాలకు దళిత బంధు ఇచ్చామని గుర్తుచేశారు. రెండో విడత దళితబంధు ఇవ్వాలని కోరామని చెప్పారు.మీరు బెదిరిస్తే భయపడేవాళ్లు ఎవరూ లేరని కాంగ్రెస్ నేతలను పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. రైతుల పక్షాన నిలబడుతామని స్పష్టం చేశారు. రూ.15 వేల రైతు భరోసా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అమ్ముడుపోయారని ఆరోపించారు. ఎమ్మెల్యే పదవి సంజయ్‌కు కేసీఆర్ పెట్టిన భిక్ష అని అన్నారు. దమ్ముంటే సంజయ్ రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్‌తో గెలవాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేని అంటూ చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ తరఫున మాట్లాడితే మేం చూస్తూ కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఏ పార్టీ అని అడిగితే దాడి చేసినట్టా అని నిలదీశారు. వందల మంది పోలీసులతో నన్ను లాక్కొచ్చారని చెప్పారు. కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టంచేశారు. మూడేళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు అధికారులతో పాటు ఎవరినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. పోలీసులకు కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు.



## ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో చిరుత సంచారం

తెలుగు వెలుగు ప్రతినిధి

రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చిరుత పులి కలకలం సృష్టించింది. ఆదివారం ఉదయం యూనివర్సిటీలో మార్నింగ్ వాక్‌కు వెళ్లిన కొందరికి చిరుత పులి కనిపించింది. దీంతో యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.యూనివర్సిటీలోని జయశంకర్ విగ్రహం వద్ద చిరుత కనిపించిందని మార్నింగ్ వాకర్స్ తెలిపారు. ఆ ప్రాంతంలో పులి పాదముద్రలను అధికారులు గుర్తించారు. అయితే మార్నింగ్ వాకర్స్‌ను గమనించిన చిరుత.. చెట్ల పొదల్లోకి వెళ్లినట్లు పేర్కొన్నారు. చిరుత పులి ఆచూకీ కోసం అటవీ శాఖ అధికారులు గాలిస్తున్నారు.గతంలోనూ క్యాంపస్ పరిసర ప్రాంతాల్లో చిరుత పులి సంచరించింది. అప్పుడు చిరుతను బంధించారు అధికారులు. చిరుతపులి శంషాబాద్, గగన్‌పహాడ్‌లోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఉండి హిమాయత్‌సాగర్, శంషాబాద్, రాజేంద్రనగర్, మొయినాబాద్‌లోని గ్రామాల చుట్టూ సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు అనుమానిస్తున్నారు.



## కెనడా ప్రధాని బరిలో లేనన్న భారత సంతతి మంత్రి..

### రాజకీయాలకు గుడ్‌బై చెబుతానన్న అనితా ఆనంద్

తెలుగు వెలుగు ప్రతినిధి

కెనడా ప్రధాని పదవికి తాను పోటీ పడటం లేదని ఆ దేశ రవాణాశాఖ మంత్రి, భారత సంతతి ఎంపీ అనితా ఇందిరా ఆనంద్ స్పష్టం చేశారు. తాను మళ్లీ ఓక్‌విల్లే పార్లమెంట్ స్థాన సభ్యురాలిగా ఎన్నికవ్వాలని కోరుకోవడం లేదని సోషల్ మీడియా వేదికగా తెలిపారు. అయితే తదుపరి పార్లమెంట్ ఎన్నికలయ్యే వరకూ కొనసాగుతానని చెప్పారు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేయడంతోపాటు అధికార లిబరల్ పార్టీ నాయకత్వ బాధ్యతల నుంచి వైదొలుగుతానని ప్రకటించిన సంగతి తెలిసిందే. జస్టిన్ ట్రూడో స్థానంలో ప్రధాని పదవికి పోటీ పడుతున్న ఐదుగురు నేతల్లో అనితా ఆనంద్ ఒకరు. ఒక పార్లమెంట్ సభ్యురాలిగా క్యాబినెట్‌లోకి తీసుకుని కీలక మంత్రి పదవులు అప్పగించినందుకు ప్రధాని జస్టిన్ ట్రూడోకు, తనను ఎన్నుకున్న ఓక్‌విల్లే ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో విద్యారంగంలో సేవలు అందించాలని భావిస్తున్నట్లు చెప్పారు.'దేశానికి, సమాజానికి మనం పలు విధాలుగా సేవ చేయొచ్చు. ఎంపీగా కెనడాను సురక్షితంగా, బలంగా, స్వేచ్ఛగా ఉంచడానికి చేయాల్సిందంతా చేశాను. నేను పుట్టక ముందు వలస వచ్చిన నా తల్లిదండ్రులు ఈ దేశ గొప్పదనాన్ని, మాకు అందించిన సహకారాన్ని చెబుతూ పెంచారు. కనుక మా లిబరల్ టీం కోసం, ఓక్‌విల్లే కోసం, అన్నింటికంటే కెనడా కోసం నేను ఇక్కడే ఉంటాను'అని అనిత తెలిపారు.అనితా ఆనంద్ (57) తండ్రి తమిళనాడుకు చెందిన ఫిజీషియన్ కాగా, తల్లి పంజాబీ.. ఆమె ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఉన్నత విద్యనభ్యసించారు. 2019లో ఓక్‌విల్లే నుంచి ఎంపీగా ఎన్నికైన అనితా ఆనంద్‌కు ట్రూడో క్యాబినెట్‌లో చోటు లభించింది. 2019-2021 మధ్య ప్రజా సేవల మంత్రిగా , తర్వాత రెండేండ్లు రక్షణ మంత్రిగా పని చేశారు. ఆమె రక్షణ మంత్రిగా ఉండగానే ఉక్రెయిన్‌కు ఆర్థిక ప్యాకేజీ ప్రకటించారు. గత నెలలో జరిగిన క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణలో అనితా ఆనంద్‌కు రవాణా, అంతర్గత వాణిజ్య వ్యవహారాలశాఖ లభించింది.



# ఎనిమిది మంది భారత జాలర్లను అరెస్టు చేసిన శ్రీలంక నేవీ..!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

భారత్‌కు చెందిని ఎనిమిది మంది జాలర్లను శ్రీలంక నేవీ ఆదివారం అదుపులోకి తీసుకున్నది. మత్స్యకారులతో పాటు రెండు పడవలను సైతం స్వాధీనం చేసుకున్నది. పట్టుబడిన మత్స్యకారులు తమిళనాడులోని రామనాథపురానికి చెందిన వారు. మత్స్యకారులు మండపం నుంచి సముద్రం వైపు వెల్లి పాక్ బే ప్రాంతంలో చేపల వేట సాగిస్తున్నట్లు నేవీ అధికారులు ఆరోపించారు. సరిహద్దు దాటి వచ్చారని నేవీ పేర్కొంది. భారతదేశం- శ్రీలంక మధ్య సంబంధాల్లో మత్స్యకారుల సమస్య వివాదాస్పద సమస్యగా కొనసాగుతున్నది. ఇలాంటి ఘటనలు ఎక్కువగా పాక్ జలసంధిలో జరుగుతుంటాయి. తమిళనాడు, ఉత్తర శ్రీలంక మధ్య ఉన్న స్ట్రిప్. ఇక్కడ ఎక్కువగా చేపల వేట సాగుతుంది. పట్టుబడిన జాలర్లను విచారణ అనంతరం జాఫ్నా మత్స్యశాఖ అధికారులకు అప్పగించారు. గతంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ భారత జాలర్లను లంక నేవీ అరెస్టు చేస్తుండడం తీవ్రమైన సమస్యగా పేర్కొన్నారు. ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో విదేశాంగ మంత్రి జైశంకర్‌కు లేఖ రాయగా.. ఈ మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.



# సరికొత్త రికార్డుకు చేరువైన ఇస్రో..!

## స్పేస్‌లో దగ్గరగా వచ్చిన ఉపగ్రహాలు..!

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చరిత్రను సృష్టించేందుకు రెడీ అయ్యింది. స్పాడెక్స్ మిషన్‌లో భాగంగా తొలిసారిగా స్పేస్ డాకింగ్ మిషన్‌ను నిర్వహించనున్నది. ఇందుకోసం నింగిలోకి పంపిన రెండు ఉపగ్రహాలను ఆదివారం మూడు మీటర్ల దగ్గరా తీసుకువచ్చింది. ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలు ప్రస్తుతం మంచి స్థితిలో ఉన్నాయని.. డాకింగ్ ప్రక్రియ కోసం రెండు ఉపగ్రహాలను దగ్గరగా తీసుకువచ్చినట్లు ఇస్రో పేర్కొంది. ఈ రెండు ఉపగ్రహాలు ఫొటోలు, వీడియోలను రికార్డ్ చేసి పంపాయి. రెండు శాటిలైట్స్‌ను మొదట 15 మీటర్లకు.. ఆ తర్వాత మూడు మీటర్లకు తీసుకువచ్చింది. డేటాను మరింత విశ్లేషించిన తర్వాత డాకింగ్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు ఇస్రో పేర్కొంది. ప్రస్తుతం డాకింగ్‌కు కేవలం 50 అడుగులు దూరంలో ఉన్నామని ఇస్రో పేర్కొంది. చిన్న అంతరిక్ష నౌకను ఉపయోగించి అంతరిక్షంలో డాకింగ్ ప్రక్రియను ప్రదర్శించడం డాకింగ్ ఉద్దేశం. అయితే, జనవరి 7, 9 తేదీల్లో డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పాడెక్స్) వాయిదాపడింది. డిసెంబర్ 30న ఇస్రో స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పాడెక్స్) మిషన్‌ను విజయవంతంగా ప్రయోగం చేపట్టింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లో తొలి లాంచ్‌ప్యాడ్ నుంచి పీఎస్‌ఎల్‌వీ సీ60 రాకెట్ రెండు ఉపగ్రహాలతో పాటు 24 పేలోడ్‌లను మోసుకెళ్లింది. దాదాపు 15 నిమిషల తర్వాత ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలను వృత్తాకార కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ రెండు రాకెట్లు ఒక్కోటి 220 కిలోల బరువు ఉంటుంది. డాకింగ్ పూర్తయితే.. ఈ టెక్నాలజీ కలిగిన నాలుగో దేశంగా భారత్ రికార్డు సృష్టించనున్నది. భారత్‌లో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను నిర్మించబోతున్నది. అలాగే, చంద్రుడిపైకి వ్యోమగాబులను పంపాలని చూస్తున్నది. ఈ క్రమంలో సంక్లిష్టమైన మిషన్లకు తప్పనిసరిగా డాకింగ్ సాంకేతిక టెక్నాలజీ అవసరం. ప్రస్తుతం ఈ టెక్నాలజీ అమెరికా, రష్యా, చైనాకు మాత్రమే ఉన్నది. ఇస్రో డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ విజయవంతంగా నిర్వహిస్తే.. ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉన్న నాలుగో దేశంగా నిలువనున్నది.



# మాజీ ఎంపీ మందా జగన్నాథం కన్నుమూత

## కొన్నాళ్లుగా అనారోగ్యం.. గుండెపోటుతో మృతి

## నేడు హైదరాబాద్‌లో అంత్యక్రియలు

## రాజకీయాల్లో అజాతశత్రువుగా పేరు

## ఉద్యమసమయంలో కేసీఆర్‌తో అడుగులు

## సీనియర్ రాజకీయవేత్తను కోల్పోయాం: కేసీఆర్

**హైదరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి/ఖైరతాబాద్/అలంపూర్, జనవరి 12 :**

రాజకీయాల్లో అజాతశత్రువుగా పేరున్న నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం (72) ఆదివారం కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతిచెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. మందా జగన్నాథం భౌతికకాయాన్ని నిమ్స్ నుంచి హైదరాబాద్‌లోని చంపాపేట్‌కు తరలించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సంతోష్‌నగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మందా జగన్నాథం మృతిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి కృషి, పార్టీకి వారు అందించిన సేవలను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఒక సీనియర్ రాజకీయవేత్తను కోల్పోయిందని కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. శోకతప్తులైన వారి కుటుంబసభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైద్యవృత్తి నుంచి రాజకీయాల్లోకి..

జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం, ప్రస్తుత ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో పెద్దపుల్లయ్య- మంద సవారమ్మ దంపతులకు 1951 మే 22వ తేదీన మందా జగన్నాథం జన్మించారు. ఆయన తండ్రి నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీలో మెకానికల్ విభాగంలో వాచ్‌మెన్‌గా, తల్లి సవారమ్మ హిల్‌కాలనీలో ఆఫీస్ అటెండెంట్‌గా పని చేశారు. విద్యాభ్యాసం అనంతరం వైద్య వృత్తిలో కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ నుంచి పోటీచేసి నాగర్‌కర్నూలు ఎంపీగా విజయం సాధించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా కొనసాగారు. తర్వాత కొంతకాలానికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1996, 1999, 2004, 2009 ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు. 2014 మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అడుగు జాడల్లో నడిచారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంపీ పదవిని త్యాగం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆయన కుమారుడికి అలంపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, మందా జగన్నాథం నాగర్‌కర్నూల్ ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ నుంచి బరిలో దిగగా, విజయం వరించలేదు. అయినా కేసీఆర్ వెంటే ఉన్నారు. ఆయన సేవలను గుర్తించిన కేసీఆర్ ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ప్రతినిధిగా క్యాబినెట్ హోదాలో రెండుసార్లు అవకాశం కల్పించారు. మందా జగన్నాథంకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మంద జగన్నాథం మృతితో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.

**మందా జగన్నాథం మృతి బాధాకరం**

మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతిపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం ప్రకటించారు. నాగర్‌కర్నూల్ ప్రజలకు సుదీర్ఘకాలం పార్లమెంటు సభ్యుడిగా సేవలందించిన మంద జగన్నాథం మృతి బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**తనదైన ముద్ర వేసిన జగన్నాథం**

మందా జగన్నాథం మృతి బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి హరీశ్‌రావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజకీయాల్లో



వారిది ప్రత్యేక ముద్ర అని పేర్కొన్నారు. మందా జగన్నాథం మృతిపై శాసనసనమండలిలో ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మె ల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రులు వేము ల ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వీ శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధా న కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మర్రి జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఆంజనేయులు, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎర్రోళ్ల తదితరులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

**సీఎం, స్పీకర్ సంతాపం**

సీఎం రేవంత్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి తదితరులు సంతాపం తెలిపారు.

# మెక్సికోలో భూకంపం..

## రిక్టర్ స్కేల్‌పై 6.2 నమోదు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నైరుతి మెక్సికో ప్రాంతంలో ఆదివారం తెల్లవారు జామున భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 6.2గా నమోదైందని యూఎస్ జియాలజికల్ సర్వే తెలిపింది. ఈ భూకంపం వల్ల ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తినష్టం సంబవించలేదని పేర్కొంది. కొలిమా సరిహద్దుకు సమీపంలో ఆగ్నేయ అక్విలాకు 21కి.మీ కేంద్రంగా 34 కిమీ లోతుల భూకంప కేంద్రం కేంద్రీకృతమై ఉంది. రాజధాని మెక్సికో సిటీకి 600 కి.మీ దూరంలో భూకంప కేంద్రం కేంద్రీకృతమై ఉందని అధికారులు గుర్తించారు. మెక్సికో అధ్యక్షుడు క్లాడియా షైన్‌బాం స్పందిస్తూ బాదితులకు అత్యవసర సేవలు అందించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆదివారం తెల్లవారుజామున 2.32 గంటలకు మిచోయాకాన్ నగర పరిధిలో భూప్రకంపనలు సంభవించడంతో భవనాలు, కార్లు కదిలిపోయాయి. కదలికలు ఆగిపోయే వరకూ ప్రజలు వీధుల్లోకి దూసుకొచ్చారని మెక్సికో జాతీయ సిస్మటాలిజికల్ సర్వీస్ తెలిపింది.



# భారత్‌లో చొరబాటుకు బంగ్లా స్మగ్లర్ల యత్నం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కోల్‌కతా : బెంగాల్‌లోని మాల్దా జిల్లా సరిహద్దులో బంగ్లాదేశ్ చొరబాటుదారులను, స్మగ్లర్లను భారత సైనికులు మన భూ భాగంలోకి రాకుండా అడ్డుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత నవాద ఔట్‌పోస్ట్ సమీపంలో చొరబాటుకు యత్నిస్తున్న సాయుధులైన 20 మంది కదలికలను బీఎస్ఎఫ్ జవాన్లు గుర్తించారు. కొందరు అప్పటికే కంచెను దాటుకుని భారత భూభాగంలోకి వచ్చినట్టు గమనించారు. సైనికుల కళ్లు గప్పేందుకు చొరబాటుదారులు ఎక్కువ కాంతి గల ఫ్లాష్‌లైట్‌ను ఉపయోగించారు. చొరబాటుదారులను చెదరగొట్టేందుకు సైనికులు గాల్లోకి రెండు రౌండ్ల కాల్పులు జరిపారు.



# పార్టీ నిర్ణయాన్ని తప్పుపట్టిన ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యే..

## తన స్థానం నుంచే పోటీ చేస్తానని స్పష్టం

**న్యూఢిల్లీ: తెలుగు వెలుగు ప్రతినిధి**

దేశ రాజధాని ఢిల్లీకి చెందిన బీజేపీ ఎమ్మెల్యే మోహన్ సింగ్ బిష్ట్, పార్టీ నిర్ణయాన్ని తప్పుపట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన నియోజకవర్గం నుంచి కపిల్ మిశ్రాను పోటీకి దించడంపై ఆయన మండిపడ్డారు. బీజేపీ తీసుకున్న ఈ నిర్ణయం పెద్ద తప్పని విమర్శించారు. 1998 నుంచి వరుసగా కరవాల్ నగర్ నుంచి పోటీ చేసిన బీజేపీ ఎమ్మెల్యే మోహన్ సింగ్ బిష్ట్, 2015లో తప్ప అన్నిసార్లు అక్కడ విజయం సాధించారు. కాగా, 2015లో ఆప్ నుంచి గెలిచి 2019లో పార్టీ మారిన కపిల్ మిశ్రా పేరును కరవాల్ నగర్ స్థానంలో తమ అభ్యర్థిగా బీజేపీ ప్రకటించింది. ఆ పార్టీ ఎమ్మెల్యే మోహన్ సింగ్ బిష్ట్ ఈ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ పెద్ద తప్పు చేసిందని విమర్శించారు. తాను వేరే స్థానానికి మారబోనని స్పష్టం చేశారు. 'ఎవరినైనా పోటీకి దింపితే వారు గెలుస్తారని బీజేపీ అనుకుంటున్నది. ఇది పెద్ద తప్పు. బురారి, కరవాల్ నగర్, ఘోండా, సీలంపూర్, గోకల్‌పురి, నంద్ నగరి స్థానాల్లో ఏమి జరుగుతుందో కాలమే చెబుతుంది. నేను వేరే ఏ స్థానం నుంచి పోటీ చేయను. జనవరి 17 లోపు కరావాల్ నగర్ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేస్తా' అని అన్నారు. మరోవైపు ఈసారి ఎన్నికల్లో తాను భారీ విజయం సాధిస్తానని మోహన్ సింగ్ బిష్ట్ ధీమా వ్యక్తం చేశారు. తన నియోజక వర్గం ప్రజలు దీని పట్ల చాలా ఉత్సాహంతో ఉన్నారని అన్నారు. అయితే ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఈసారి ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు.



# లోయలో పడిన బస్సు.. నలుగురు మృతి, 17 మందికి గాయాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

డెహ్రాడూన్: ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పింది. లోయలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు మరణించారు. 17 మంది గాయపడ్డారు. పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరాఖండ్‌లోని పౌరి గర్వాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. శ్రీనగర్ ప్రాంతంలోని దహల్చోరి దగ్గర కొండ దిగువన వంద మీటర్ల దూరంలో అది బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మరణించారు. 17 మంది గాయపడ్డారు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పౌరి గర్వాల్ జిల్లా అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అర్ధరాత్రి వేళ పొరుగింటి డోర్‌కు నిప్పుపెట్టిన మహిళ..

## వీడియో వైరల్

**లక్నో: తెలుగు వెలుగు ప్రతినిధి**

అర్ధరాత్రి వేళ ఒక మహిళ పొరుగింటి డోర్‌కు నిప్పుపెట్టింది. ఆ ఇంటి వారు అప్రమత్తమయ్యారు. వెంటనే మంటలను ఆర్పివేశారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. పొరుగింటి మహిళ ఇది చేసినట్లు తెలిసి షాక్ అయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్ నగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఖై ఖేడా గ్రామానికి చెందిన ఒక మహిళ శనివారం అర్ధరాత్రి వేళ తన ఇంటి నుంచి బయటకు వచ్చింది. ఒంటినిండా కప్పుకున్న ఆమె ఆ వీధిలో నడిచి ఒక ఇంటి వద్దకు వెళ్లింది. ఆ ఇంటి తలుపునకు నిప్పంటించింది. ఆ తర్వాత అక్కడి నుంచి ఆమె వెళ్లిపోయింది. కాగా, తలుపు వద్ద మంటలు గమనించిన ఆ ఇంట్లోని వారు అప్రమత్తమయ్యారు. వెంటనే మంటలను ఆర్పివేశారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. అదే వీధికి చెందిన మహిళ ఈ చర్యకు పాల్పడినట్లు గుర్తించారు. ఆమెపై కేసు నమోదు చేశారు. మరోవైపు ఆ మహిళ ఏ ఉద్దేశంతో ఇలా చేసింది?, వర్గాల మధ్య గొడవలు సృష్టించేందుకేనా? అన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆమె గతంలో కూడా ఇలా చేసిందా? అన్నది ఆరా తీస్తున్నారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# తెలంగాణలో కార్యకలాపాలను విస్తరించిన ప్యూర్ ఈవీ..

## ఖమ్మంలో కొత్త షోరూం ప్రారంభం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారులలో ఒకటైన ప్యూర్ ఈవీ, ఈరోజు తెలంగాణలోని ఖమ్మం జిల్లా మధిరలో కొత్త షోరూమ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ %ఒ% సర్వీస్ సెంటర్ 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది, బ్రాండ్ యొక్క అధునాతన సాంకేతికతను, ఉన్నత శ్రేణి ఉత్పత్తులను డెలివరీ చేయడానికి వినియోగదారులకు అద్భుతమైన ప్రాంగణం ను అందిస్తుంది. ఈ కొత్త షోరూమ్ ప్యూర్ ఈవీ యొక్క పూర్తి ఉత్పత్తి జాబితా ను ప్రదర్శిస్తుంది, పర్యావరణ అనుకూలమైన , స్వచ్ఛమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన రవాణా పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్ ను తీరుస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీమతి మల్లు నందిని సహా మరియు ఇతర విశిష్ట అతిథులు, ప్రముఖులు పాల్గొన్నారు . గ్రీన్ మొబిలిటీని అభివృద్ధి చేయడంలో మరియు ప్రాంతం యొక్క సుస్థిరత లక్ష్యాలకు దోహదపడటంలో కంపెనీ కార్యక్రమాలను అభినందించారు. ప్యూర్ ఈవీ సహ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ శ్రీ రోహిత్ వదేరా ఈ విస్తరణ గురించి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, “ఆవిష్కరణ మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల పూర్తి నిబద్ధతతో నడిచే ప్యూర్ ఈవీ తెలంగాణలోని ఖమ్మంలో కొత్త షోరూమ్‌ను ప్రారంభించడం పట్ల సంతోషం గా ఉంది. ఈ విస్తరణ, ఈ ప్రాంతంలోని ప్రతి ఒక్కరికీ ఎలక్ట్రిక్ మొబిలిటీని అందుబాటులోకి తీసుకురావాలనే మా లక్ష్యం ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అనుమతిస్తుంది. కస్టమర్‌లు ఇప్పుడు సుస్థిరత మరియు అత్యాధునిక సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన మా అధిక-పనితీరు గల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల శ్రేణిని సౌకర్యవంతంగా అన్వేషించవచ్చు” అని అన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీమతి మల్లు నందిని మాట్లాడుతూ కొత్త షోరూమ్‌తో ఖమ్మంలో ప్యూర్ ఈవీ తమ కార్యక్రమాలను విస్తరించడం అభినందనీయం. ఈ కార్యక్రమం, వారి అధిక పనితీరు మరియు పర్యావరణ అనుకూల ఎలక్ట్రిక్ వాహనాలను తెలంగాణ ప్రజలకు మరింత చేరువ చేయడమే కాకుండా స్వచ్ఛమైన మరియు హరిత భవిష్యత్తు కోసం ప్రభుత్వ లక్ష్యం కు మద్దతు ఇవ్వడానికి బలమైన నిబద్ధతను కూడా ప్రదర్శిస్తుంది. పర్యావరణ అనుకూల ప్రయాణ పరిష్కారాలను అందించడం ద్వారా, ఈ లక్ష్యం ను నిజం చేయడంలో ప్యూర్ ఈవీ కీలక పాత్ర పోషిస్తోంది” అని అన్నారు. ప్యూర్ ఈవీ నేడు భారతదేశంలోని టాప్ 10 %జుఎ% 2 వీలర్ల తయారీదారులలో ఒకటిగా నిలిచింది . అత్యాధునిక బ్యాటరీ సాంకేతికత ద్వారా కంపెనీ పురోగతి సాధిస్తోంది, ఇది కార్బన్ డయాక్సైడ్ (%జూ%2) ఉద్గారాలను ఆకట్టుకునే రీతిలో 96,848 టన్నుల మేరకు తగ్గించడంలో సహాయపడింది. పర్యావరణ పరిరక్షణ పట్ల దాని కొనసాగుతున్న నిబద్ధతలో భాగంగా, ప్యూర్ ఈవీ ప్రస్తుతం %వూశ్రీబ్‌శీ 7+ హీూశ, వూశ్రీబ్‌శీ 7+, వఎశీణతీఎట్ 350, జు=ూచీజజు చీవశీ%ం మరియు %మతీఎర్ శ%లను అందిస్తోంది. రాబోయే 30 నెలల్లో 250 కొత్త డీలర్‌షిప్‌లను జోడించాలనే లక్ష్యంతో కంపెనీ ఇటీవల ప్రతిష్టాత్మకమైన గ్రోత్ రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించింది. ఈ విస్తరణ దీర్ఘ-శ్రేణి ఎలక్ట్రిక్ స్కూటర్లు, మోటర్ సైకిళ్ళు మరియు పెద్ద %దీ2దీ% కాంట్రాక్టుల కోసం పెరుగుతున్న డిమాండ్‌తో ప్యూర్ ఈవీ యొక్క నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా 320 అవుట్‌లెట్‌లకు పెంచుతుంది.






# 16 మందిని బలిగొన్న కాలిఫోర్నియా కార్చిచ్చు..

## అమెరికా చరిత్రలో దారుణ విపత్తు అన్న ట్రంప్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

దక్షిణ కాలిఫోర్నియా కార్చిచ్చుపై అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అమెరికా చరిత్రలో చోటుచేసుకున్న అత్యంత దారుణమైన విపత్తుల్లో ఈ కాలిఫోర్నియా కార్చిచ్చు ఒకటని అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆయన ఒక పోస్టు పెట్టారు.‘లాస్ ఏంజిల్స్‌లో కార్చిచ్చు ఇంకా రగులుతూనే ఉంది. వాటిని ఎలా అదుపు చేయాలో రెస్క్యూ టీమ్స్‌కు అంతుబట్టడం లేదు. ఇప్పటికే పలు ఇళ్లు కాలిపోయాయి. ఇంకా చాలా ఇళ్లు కాలిపోయే ప్రమాదం ఉంది. ఆ ప్రదేశం అంతా మరుభూమిలా మారింది. దేశ చరిత్రలో ఇదే అత్యంత దారుణమైన విపత్తు. వాళ్లు మంటలను అదుపు చేయలేకపోతున్నారు. అందులో వాళ్ల తప్పేముంది..?’ అని ట్రంప్ వ్యాఖ్యానించారు. గత కొన్ని రోజులుగా రగులుతున్న ఈ కాలిఫోర్నియా కార్చిచ్చులో ఇప్పటివరకు 16 మంది ప్రాణాలు కోల్పోయారని అక్కడి మీడియా పేర్కొంది. దాదాపు 2 లక్షల మంది నిరాశ్రయులైనట్లు తెలిపింది. దాదాపు 10 వేల ఇళ్లు ఆ మంటల్లో కాలిపోయినట్లు వెల్లడించింది. మొత్తంగా 35 వేల ఎకరాల విస్తీర్ణంలో మంటలు వ్యాపించాయని, ఇది పరిమాణంలో మ్యానహట్టన్ కంటే రెండున్నర ఇంతలు ఎక్కువని యూఎస్ మీడియా పేర్కొంది.



# రంగురంగుల పతంగులు.. రకరకాల డిజైన్‌లు..

## అలరించిన కైట్ ఫెస్టివల్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సంక్రాంతి పండుగ వచ్చిందంటే ఇళ్ల ముంగిట పెద్దపెద్ద ముగ్గులు, గంగెద్ల కోలాహలం, కోడి పందాలు, ఎడ్ల పందాలు మాత్రమే కాదు. పతంగులు కూడా ప్రత్యేకం. సంక్రాంతి పండుగకు ముందు, వెనుక కలిపి దాదాపు నెల రోజులపాటు పిల్లలు, పెద్దలు పతంగులు ఎగురవేస్తూ ఎంజాయ్ చేస్తారు. దేశంలోని వివిధ పట్టణాల్లో ఒకటిరెండు రోజులపాటు ప్రత్యేకంగా కైట్ ఫెస్టివల్స్ నిర్వహిస్తారు. ఈ ఫెస్టివల్ జనం భారీ సంఖ్యలో పాల్గొని ఎంజాయ్ చేస్తుంటారు. రకరకాల డిజైన్‌లతో కూడిన రంగులరంగుల పతంగులు ఈ కైట్ ఫెస్టివల్స్‌లో సందర్శకులను అలరిస్తుంటాయి. ఇవాళ గుజరాత్‌లోని రాజ్‌కోట్ నగరంలో అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన జనం ఈ కైట్ ఫెస్టివల్‌కు హాజరై ఎంజాయ్ చేశారు. రకరకాల పతంగులను తమ సెల్‌ఫోన్ కెమెరాల్లో బంధించేందుకు పోటీపడ్డారు. పతంగులతో సెల్ఫీలు కూడా తీసుకున్నారు. సంక్రాంతి సందర్భంగా ప్రతి ఏటా రాజ్‌కోట్‌లో కైట్ ఫెస్ట్ నిర్వహిస్తారు.



# కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో కూలిన శిథిలాల నుంచి.. 28 మంది కూలీల రెస్క్యూ

**లక్నో: తెలుగు వెలుగు ప్రతినిధి**

ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో బిల్డింగ్ సెంట్రింగ్ కూలడంతో శిథిలాల కింద పలువురు కూలీలు చిక్కుకున్నారు. (%ఖుఅఖుబయ ఘఅశ్రీఖుఎ ర్ఫ్‌అశీఅ%) దీంతో వారిని కాపాడేందుకు16 గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఆదివారం ఉదయం 28 మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. రక్షించిన వారందరినీ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని చెప్పారు.కాగా, కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో కొత్తగా రెండంతస్తుల బిల్డింగ్ నిర్మిస్తున్నారు. అయితే స్లాబ్ కోసం ఏర్పాటు చేసిన సెంట్రింగ్ శనివారం కూలిపోయింది. శిథిలాల కింద పలువురు కూలీలు చిక్కుకున్నారు. పోలీసులు, ఫైర్ సిబ్బందితోపాటు జాతీయ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం, రైల్వే సిబ్బంది, రెస్క్యూ బృందాలు రాత్రంతా శిథిలాలు తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. చిక్కుకున్న వారందరినీ సురక్షితంగా బయటకు తెచ్చారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. మరోవైపు బిల్డింగ్ స్లాబ్ సెంట్రింగ్ కూలిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

## నలుగురు మావోయిస్టులు మృతి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా లో ఆదివారం ఉదయం భద్రతాసిబ్బందికి, మావోయిస్టులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్ నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇవాళ ఉదయం డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ , స్థానిక పోలీసులు సంయుక్తంగా మావోయిస్టుల కోసం సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మావోయిస్టులు ఎదురుపడటంతో కాల్పులు జరిగాయి. బీజాపూర్ జిల్లా మద్దేడు పోలీస్‌స్టేషన్ పరిధిలో బందిపొరా-కోరెన్‌జోడ్ అటవీ ప్రాంతంలో ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. రెండు వైపుల నుంచి కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఘటనా ప్రాంతం నుంచి పోలీసులు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. నారాయణపూర్ జిల్లాలో కూడా మావోయిస్టుల కోసం పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు నక్సల్స్‌కు సంబంధించిన బారీ డంప్‌ను స్వాధీనం చేసుకున్నారు.కాగా ఛత్తీస్‌గఢ్‌లో ఈ మధ్యకాలంలో మావోయిస్టుల కోసం సెర్చింగ్‌ను పోలీసులు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఈ నెల 4న బస్తర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లో కూడా ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఈ నెల 6న మావోయిస్టుల కోసం గాలిస్తున్న డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ వాహనాన్ని మావోయిస్టులు మందుపాతరతో పేల్చారు. ఈ ఘటనలో 8 మంది జవాన్‌లతోపాటు డ్రైవర్ మరణించారు.




# సమోసాలో బ్లేడ్.. కొనుగోలు చేసిన వ్యక్తి షాక్

**జైపూర్:తెలుగు వెలుగు ప్రతినిధి**

సమోసాలో బ్లేడ్ ముక్క కనిపించింది. ఇది చూసి కొనుగోలు చేసిన వ్యక్తి షాక్ అయ్యాడు. దీంతో ఈటరీలోని వ్యక్తిని అతడు నిలదీశాడు. సరైన సమాధానం ఇవ్వకపోగా, దురుసుగా ప్రవర్తించాడు. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తి దీని గురించి పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. రాజస్థాన్‌లోని టోంక్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నివాయ్ టౌన్‌కు చెందిన రమేష్ వర్మ హెూంగార్డుగా పని చేస్తున్నాడు. జైన్ నామ్కీన్ భండార్ నుంచి కచోరీ, మిర్చీ బజ్జీలు, సమోసాలు కొనుగోలు చేశాడు. ఇంటికెళ్లిన తర్వాత ఒక సమోసాను విరిచాడు. షేవింగ్ బ్లేడ్ ముక్క అందులో ఉండటం చూసి షాక్ అయ్యాడు.కాగా, రమేష్ వర్మ వెంటనే ఆ ఈటరీ వద్దకు వెళ్లాడు. సమోసాలో బ్లేడ్ ముక్క ఉండటాన్ని చూపించాడు. అయితే షాపులోని వ్యక్తి అతడి పట్ల దురుసుగా ప్రవర్తించాడు. అక్కడి నుంచి బలవంతంగా పంపించాడు. ఈ నేపథ్యంలో పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులకు రమేష్ ఫిర్యాదు చేశాడు. దీంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆ షాపు వద్దకు వెళ్లి పరిశీలించారు. ఆహార పదార్థాల నమూనాలను సేకరించారు. మరోవైపు పోలీసులు కూడా ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బీహార్‌లో పప్పు యాదవ్ నిరసన.. రోడ్లను దిగ్బంధించి,

## షాపులు మూయించిన మద్దతుదారులు

**పాట్నా:తెలుగు వెలుగు ప్రతినిధి**

బీహార్‌లోని పూర్ణియాకు చెందిన స్వతంత్ర ఎంపీ రాజేష్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్ ఆదివారం ఆ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) పరీక్షను రద్దు చేసి తిరిగి పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పాట్నాలో ఆయన నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పప్పు యాదవ్ మద్దతుదారులు రెచ్చిపోయారు. పలు షాపులను బలవంతంగా మూయించారు. రోడ్లను దిగ్బంధించారు. టైర్లు తగులబెట్టారు. దీంతో ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కాగా, గత ఏడాది డిసెంబర్ 13న బీపీఎస్సీ నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ కంబైన్డ్ (ప్రిలిమినరీ) కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందని అభ్యర్థులు ఆరోపించారు. ఈ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నాటి నుంచి అభ్యర్థులు నిరసనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీహార్‌లోని ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల నిరసనకు సంఘీభావం, మద్దతు ప్రకటిస్తున్నాయి. ఆ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.



# పోలీస్ ఉద్యోగ పరీక్షలో మైక్రో హియరింగ్ పరికరం వినియోగం.. అభ్యర్థి అరెస్ట్

**ముంబై: తెలుగు వెలుగు ప్రతినిధి**

ఎలాగైనా పోలీస్ శాఖలో ఉద్యోగం దక్కించుకోవాలని ఒక వ్యక్తి భావించాడు. ఎంపిక పరీక్షలో మోసానికి పాల్పడ్డాడు. మైక్రో హియరింగ్ పరికరం వినియోగించి దొరికిపోయాడు. మున్నాభాయ్ ఎంబీబీఎస్ సినిమాలో మాదిరిగా ప్రయత్నించిన ఆ అభ్యర్థిని పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. జల్నా జిల్లాలోని భోకర్దాన్‌కు చెందిన 22 ఏళ్ల కుష్నా దల్వి, శనివారం ముంబై ఓషివారాలోని రాయ్‌గఢ్ మిలిటరీలో నిర్వహించిన డ్రైవర్ కానిస్టేబుల్ పరీక్షకు హాజరయ్యాడు. ఎగ్జామ్ రాస్తున్న అతడి చర్యలపై ఇన్విజిలేషన్ డ్యూటీలో ఉన్న పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. కుష్నాను పరిశీలించగా ఎడమ చెవిలో ఒక వినికిడి పరికరం ఉంది. దాని ద్వారా ఇద్దరు స్నేహితులను ప్రశ్నలకు సమాధానాలు అడిగి రాస్తున్నట్లు పసిగట్టారు.కాగా, మైక్రో హియరింగ్ పరికరం పూర్తిగా చెవి లోపల ఉండటంతో పోలీసులు తొలుత దానిని గుర్తించలేకపోయారు. బ్లూటూత్ ద్వారా మొబైల్ ఫోన్‌కు అది కనెక్ట్ అయ్యిందని తెలుసుకున్నారు. కుష్నా స్నేహితులు సచిన్ బావస్కర్, ప్రదీప్ రాజ్‌పుత్ దాని ద్వారా ఫోన్‌లో అతడితో మాట్లాడుతూ ప్రశ్నలకు సమాధానాలు చెబుతున్నట్లు కనుగొన్నారు. మరోవైపు కుష్నా నుంచి ఆ వినికిడి పరికరం, సిమ్‌కార్డు, మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతడ్ని అరెస్ట్ చేశారు. కుష్నాతోపాటు అతడికి సహకరించిన ఇద్దరు స్నేహితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# సంక్రాంతికి 'జైలర్ 2' స్పెషల్ గ్లింప్స్.

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్ రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్శియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం.అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమాకి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. జైలర్ 2 ప్రోమోను పొంగల్ కానుకగా విడుదల చేయనున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన షూట్‌ని కూడా డిసెంబర్‌లోనే మేకర్స్ కంప్లీట్ చేసినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



ఈ సీన్స్ పడి ఉంటే

# థియేటర్లు బద్దలయ్యేవి..

## 'పుష్ప రీలోడెడ్' గ్లింప్స్ రిలీజ్



ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే.ఇప్పటికే బాహుబలి 2 రికార్డుతో పాటు బాలీవుడ్ అత్యధిక కలెక్షన్ల రికార్డును బద్దలుకొట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ క్రమంలోనే పుష్ప 2 మేకర్స్ సినిమా లవర్స్‌కు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో విడుదలకు ముందు డిలీట్ చేసిన 20 నిమిషాలను యాడ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ముందుగా జనవరి 11న యాడ్ చేద్దామనుకున్నా మేకర్స్ అనుకోని కారణాల వలన జనవరి 17కి వాయిదా వేసింది. తాజాగా 20 నిమిషాల డిలీటెడ్ సీన్స్‌కి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది చిత్రబృందం.ఈ డిలీటెడ్ సీన్స్‌లో పుష్ప ఎంట్రీ సీన్‌లో వచ్చిన ఫైట్‌లో వాటర్‌లో పడడంతో కట్ అయిన సీన్‌ను యాడ్ చేస్తుండగా.. దీనితో పాటు కన్నడ నటుడు తారక్ పొన్నప్పతో వచ్చే యాక్షన్ సీన్‌ని కూడా జత చేయబోతున్నట్లు తెలుస్తుంది.

# హనుమాన్ ఓ మాయాజాలం..

## ప్రేక్షకులకు డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కృతజ్ఞతలు



తెలుగు ఇండస్ట్రీ నుంచి విడుదలై పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసింది హనుమాన్.ప్రశాంత్ వర్మదర్శకత్వంలో సూపర్ హీరో ఫిల్మ్‌గా విడుదలైన ఈ చిత్రం ఉత్తరాదిన కూడా అద్భుతమైన వసూళ్లను రాబట్టింది. ఈ మూవీ సక్సెస్‌ఫుల్‌గా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో ఓ సందేశాన్ని అందరితో పంచుకున్నాడు ప్రశాంత్ వర్మ.హను-మాన్ అందుకున్న అపారమైన ప్రేమ, అభిమానానికి నేను నిజంగా కృతజ్ఞుడను. మన పురాతన ఇతిహాసాలను ఆధునిక సూపర్ హీరోతో జోడించి చూపించిన విజన్‌ను మనం షేర్ చేసుకున్నప్పటి నుండి నేటి వరకు ఏడాది పూర్తయింది. ఈ మాయాజాలాన్ని సృష్టించడంలో తమ మనస్సును పెట్టిన అద్భుతమైన నిర్మాతలు, తారాగణం, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.హనుమాన్ నాకు హిట్ కంటే ఎక్కువ ఇచ్చింది. అది నాలో ఆశలను రేకెత్తించింది. ఆ అభిరుచి, ఆశీర్వాదాలు అద్భుతాలు జరిగేలా చేసింది. మీ విశ్వాసం, మద్దతుకు ధన్యవాదాలు. మనమంతా కలిసి మనందరినీ ఏకం చేసే, మనకు స్ఫూర్తినిచ్చే కథలను వేడుక చేసుకుందాం అని ట్వీట్ చేశాడు. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.ప్రశాంత్‌శర్మకు శుభాకాంక్షలు తెలియజేస్తూనే హనుమాన్ సీక్వెల్ అప్‌డేట్ ఇవ్వాలని అడుగుతున్నారు. కన్నడ స్టార్ యాక్టర్ రిషబ్ శెట్టి లీడ్ రోల్‌లో వస్తోన్న జైహనుమాన్ షూటింగ్ దశలో ఉండగా.. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



# దుబాయ్ రేసింగ్ ఈవెంట్ లో హీరో అజిత్ కు 3వ స్థానం... ప్రశంసల వర్షం

## అజిత్ టీమ్ పోడియం ఫినిష్

### త్రివర్ణ పతాకం చేతబూని ఆనందం వ్యక్తపరిచిన అజిత్

తమిళ అగ్ర హీరో అజిత్ కుమార్ బైక్, రేసర్ కూడా. తాజాగా ఆయన దుబాయ్ 24హెచ్ కార్ రేసింగ్ ఈవెంట్లో హేమాహేమీలతో పోటీ పడి మూడో స్థానంలో నిలవడం విశేషం. ప్రొఫెషనల్ డ్రైవర్లు పోటీ పడిన ఈ సర్క్యూట్ రేస్ లో ఆయన టీమ్ పోడియం ఫినిష్ అందుకోవడం హైలైట్ గా నిలిచింది. అజిత్ టీమ్ ఈ రేసులో జీటీ4 కేటగిరీలో పోటీపడింది. రేసు ముగిసిన వెంటనే అజిత్ భారత జాతీయ పతాకం చేతబూని సర్క్యూట్ లో కలియదిరిగారు. జెండా ఊపుతూ తన ఆనందోత్సాహాలను ప్రదర్శించారు.కాగా, అజిత్ దుబాయ్ కార్ రేసులో పతకం సాధించడంతో ఆయనపై ప్రశంసల వర్షం కురుస్తోంది. టాలీవుడ్ యువ హీరో అక్కినేని నాగచైతన్య కూడా అజిత్ సాధించిన విజయం పట్ల స్పందించారు. "అజిత్ సార్... అదరగొట్టారు మీరు! ఏం జర్నీ, ఏం విజయం! మమ్మల్నిందరినీ గర్వించేలా చేసినందుకు మీకు శుభాభినందనలు" అంటూ ట్వీట్ చేశారు.ఇక, తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై కూడా అజిత్ ఘనత పట్ల స్పందించారు. అజిత్ సాధించిన విజయం భారత్ కు గర్వకారణమని తెలిపారు. ఏ రంగంలో అడుగుపెట్టినా తన అంకితభావం, తపనతో లెక్కలేనంతమందికి అజిత్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని కొనియాడారు.ఇదే రేసింగ్ ఈవెంట్లో కొన్ని రోజుల కింద అజిత్ కారు ప్రాక్టీస్ సెషన్ లో ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. వేగంగా దూసుకొచ్చిన అజిత్ కారు... ప్రొటెక్షన్ వాల్ ను ఢీకొని గింగిరాలు తిరుగుతూ రోడ్డుపై నిలిచిపోయింది. అయితే అజిత్ కేమీ ప్రమాదం కలగలేదు. ఆయనను మరో వాహనంలో రేసింగ్ ట్రాక్ నుంచి తరలించారు.



# కాలికి గాయంతో రష్మిక..

## ఫొటోలు పెట్టిన నేషనల్ క్రష్



నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి ఇటీవల ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. రష్మిక జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై డాక్టర్‌ను కలువగా.. గాయం చిన్నదే అని.. పెద్దగా ప్రమాదం లేదని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఒక వారం పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో రష్మిక ప్రస్తుతం ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తన కాలి గాయంకి సంబంధించి ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది ఈ భామ.సరే నాకు నేను నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటున్నాను. నా పవిత్ర జిమ్ మందిరంలో నేను గాయపడ్డాను. ప్రస్తుతం నేను హెూప్ మోడ్ లో ఉన్నాను. కొన్ని వారాలు లేదా కొన్ని నెలలు పడుతుందో తెలీదు. ఆ దేవుడికే తెలియాలి. నేను మళ్ళీ తామా, సికిందర్, కుబేర సెట్స్ కి తిరిగి వెళ్లాలని అనుకుంటున్నాను. నేను ఆలస్యం చేస్తున్నందుకు నా దర్శకులకు సారీ. నేను త్వరగా తిరిగి వచ్చి యాక్షన్ చేయడానికి ప్రయత్నిస్తాను. ఈ లోపు నేను మీకు అవసరమైతే ఒక మూలాన కూర్చొని బన్నీ హాప్ వ్యాయామం చేయడానికి ప్రయత్నిస్తాను అంటూ రష్మిక చెప్పుకోచ్చింది.

# రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ..

## సందీప్ కిషన్ మజాకా టీజర్



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ సందీప్ కిషన్ ఈ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం మజాకా ఇప్పటికే లాంచ్ చేసిన మజాకా టైటిల్, ఫస్ట్ లుక్‌లో సందీప్ కిషన్ పంచె కట్టులో కొత్తగా కనిపిస్తూ సందడి చేస్తున్నాడు.తాజాగా మేకర్స్ టీజర్ లాంచ్ చేశారు. ఆర్కే బీచ్‌లో మందుకొడుతున్న ఇద్దరినీ స్టేషన్‌కు తీసుకొచ్చాం సార్.. హీరోహీరోయిన్లు స్టేషన్‌లో ఉన్న సీన్లతో మొదలైంది టీజర్. ఫన్ ఎలిమెంట్స్‌తో సాగనున్నట్టు టీజర్ చెబుతోంది. అక్కడ పోసుకున్నది బీరు కాదండి.. నా ఉసురు అని సందీప్ కిషన్ అంటుంటే.. నాకు తెలియక అడుగుతున్నాను బీర్ బెటరా.. విస్కీ బెటరా అని అడుగుతోంది రీతూవర్మ. దీనికి రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ అంటున్నాడు.ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, మన్మథుడు ఫేం అన్షు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న విడుదల చేస్తున్నారు. ఈ మూవీని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. మజాకా ఓటీటీ, శాటిలైట్ రైట్స్ రూ.23 కోట్లకు అమ్ముడుపోయినట్టు ఫిలిం నగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్.మజాకా టీజర్..

# పన్నెండేళ్లైనా తగ్గని క్రేజ్..

## విశాల్ మద గజ రాజకు టాక్ ఎలా ఉందంటే..?



తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో మంచి ఫ్యాన్ బేస్ ఉన్న యాక్టర్లలో ఒకడు విశాల్ . విశాల్ నటించిన సినిమాల్లో ఒకటి మదగజరాజ. సుందర్ సీ డైరెక్ట్ చేసిన ఈ మూవీ యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కింది. 2013 పొంగల్ కానుకగా జనవరిలోనే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలు కారణాలతో వాయిదా పడుతూ.. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత నేడు థియేటర్లలోకి వచ్చేసింది.సోషల్ మీడియాలో వస్తున్న ట్రెండ్స్ ప్రకారం ఈ చిత్రం మంచి హిట్ టాక్ తెచ్చుకుంది. ప్రేక్షకులు థియేటర్లలో సినిమాను ఎంజాయ్ చేయడమే కాదు.. ఎక్స్‌లో పాజిటివ్ ట్వీట్స్‌తో సినిమాపై మరింత హైప్ వస్తోంది. దశాబ్దం కాలం తర్వాత సిల్వర్ స్క్రీన్‌పైకి వచ్చినప్పటికీ కామెడీ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం.ఈ చిత్రంలో అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ మూవీకి మల్టీ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ ఆంటోనీ సంగీతం అందించాడు. మరి దశాబ్ధం తర్వాత థియేటర్లలో సూపర్ రెస్పాన్స్ తెచ్చుకుంటూ విశాల్‌కు క్రేజీ ఎలా ఉందో చెప్పకనే చెబుతుంది.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690